www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

బుధవారం, 22.05.2024, హైదరాబాద్ | తెలుగు దిన పత్రిక | సంపుటి: 2, సంచిక: 221



## తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొంటాం

### గత ప్రభుత్వం అవి కొనలేదు

- ధాన్యం సేకరించిన మూడు రోజుల్లోనే నగదు జమ చేస్తున్నాం
- వరికి రూ.500 బోనస్ సన్న రకం నుంచి మొదలుపెట్టాం
- ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- కేసీఆర్ కంటే ఎక్కువగా ఈసారి 7,215 కొనుగోలు కేంద్రాలను తెరిచాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వివరాలు 2లో



- పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కోసం కొత్త పాలసీలు
- ఎన్నికల కోడ్ ముగిసే లోగా పూర్తి పాలసీ
- ది బెస్ట్ పాలసీలు రూపొందించండి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

## పారిశ్రామిక విధానానికి ఆరు కొత్త పాలసీలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి మంగళవారం అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్‌టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు.

**'ఆరు కొత్త పాలసీలు'**

పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ క్రమంలో అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పారిశ్రామికాభివృద్ధి మరింత మెరుగుపరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి సీఎం నివాళి**

ఉదయం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్లోని సోమాజిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ మిగతా 2లో



## రాష్ట్రంలో యూ ట్యాక్స్

- ఇప్పటి వరకు రూ.950 కోట్ల కుంభకోణం
- ఉత్తమ్ కేసీ వేణుగోపాల్‌కు రూ.500 కోట్లు ఇచ్చారు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో కొత్తగా 'యూ' ట్యాక్స్ మొదలైందని, 'యూ' ట్యాక్స్ పేరిట అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎంత ఇస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. 'యూ' ట్యాక్స్ ద్వారా వచ్చిన డబ్బులో నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ.500 కోట్లు కేసీ వేణుగోపాల్ కి ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తోటి మంత్రులు, ఎమ్మెల్యేలు తనకంటే ముందుకు వెళ్తున్నారని, భవిష్యత్ లో తానెక్కడ వెనుకపడి పోతానోననే భయంతో ఆ డబ్బు అందజేశారని ఏలేటి వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలు స్వేచ్ఛగా అమ్ముకునే పరిస్థితి తెలంగాణలో లేదని, కొనుగోలు కేంద్రాల్లో ప్రతి బస్తాకు 2 నుంచి 4 కిలోలు అదనంగా తూకం మిగతా 2లో

**సందేశ్‌ఖాలీలో మహిళల దుస్థితి చూసి**

## హృదయం ముక్కలైంది

**ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సందేశ్‌ఖాలీలో మహిళల దుస్థితి చూసి తన హృదయం ముక్కలైందని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో మహిళల భావోద్వేగాలతో భారతీయ జనతా పార్టీ ఆడుకుందని, ఇప్పుడు కాషాయ పార్టీ చేసిన కుట్రలన్నీ బయటపడుతున్నాయని మమత మండిపడ్డారు. బసీర్‌హాట్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించిన మిగతా 2లో

## మరోసారి మోసపోవద్దు



- కాంగ్రెస్ తప్పుడు హామీలతో గద్దెనెక్కింది
- డిసెంబర్ 9 నాడు రుణమాఫీ అంటూ చెప్పిన రేవంత్
- ఇప్పుడు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాడు
- స్వల్ప తేడాతోనే కాంగ్రెస్ ఓడిపోయింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, ఫించన్లు, 2 లక్షల ఉద్యోగాలు అంటూ ఇన్ని హామీలిచ్చి మోసం చేసిన వాళ్లకు బుద్ధి చెప్పకపోతే మనదే తప్పు అవుతదని కేటీఆర్ ప్రజల్ని హెచ్చరించారు. వరంగల్ నల్గొండఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగార్జున సాగర్ లో జరిగిన పార్టీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మట్లాడారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ అని రేవంత్ రెడ్డి అన్నాడు. ఇప్పుడు మాత్రం ఊసరవెల్లి లాగా తేదీలు మారుస్తున్నాడని మండిపడ్డారు. ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడిది తప్పు. కానీ రెండోసారి మోసపోతే మాత్రం మోస పోయిన వాళ్లదే తప్పు అవుతదని.. అరచేతిలో వైకుంఠం చూపి ఆరు గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. సిగ్గులేకుండా ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని.. పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఇల్లు కట్టుకుంటే ఎంతో శ్రద్ధగా చేస్తామో అలాగే అభివృద్ధి చేశామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారిందని.. తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుంది అన్నట్లుగా అభివృద్ధి చేశామన్నారు. ఓ వైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమ రంగాన్ని పరుగులు పెట్టించామన్నారు. మిగతా 2లో

## వారణాసిలో వార్ వన్ సైడే..

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆరో విడుతలో భాగంగా జూన్ 1న వారణాసిలో జరిగే ఎన్నికల్లో వార్ వన్ సైడే ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. పోలయ్యే ఓట్లలో అత్యధిక శాతం శాతం మోడీకే పడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వారణాసిలో ఎన్నికల ప్రచారంలో మంగళవారం బండి పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియోజకవర్గమైన వారణాసిలో తెలుగువారు అత్యధికంగా నివసించే పాండే హవేలీ, సోనార్ పుర తదితర ప్రాంతాల్లో బండి సంజయ్ డోర్ మిగతా 2లో

## కండ్లు చెదిరేలా ఏసీపీ ఆస్తులు

- ఏసీపీ ఉమామహేశ్వర్ రావు ఇంట్లో సోదాలు
- సాహితీ ఇన్ ఫ్రా స్కామ్‌లో భారీగా అవినీతి చేసినట్టు ఆరోపణలు
- 50 లక్షల నగదు, భారీగా ఆస్తి పత్రాలు సీజ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు, ఆయన కూతురు ఇంట్లో ఏసీబీ నిర్వహిస్తున్న సోదాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది. ఉమామహేశ్వరరావు ఇంట్లో సోదాలు నిర్వహిస్తుండగా.. ఎస్పీ గోనె సందీప్ రావుకు చెందిన డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. ఈ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. సందీప్ రావు డీసీపీగా పని చేస్తున్నారు. ఆయన ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రీ లాంచ్ పేరుతో వందల కోట్లు మోసం చేసిన సాహితి ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ మోసం కేసును ఏసీపీ ఉమామహేశ్వరరావు విచారణ చేస్తున్నాయి. అయితే కేసులో పెద్దగా పురోగతి లేకపోవడంతో ఉమామహేశ్వరరావుపై అనేక ఆరోపణలు ఉండటంతో ఏసీబీ అధికారులు రెయిడ్ చేశారు. మిగతా 2లో

## 10 వర్సిటీలకు కొత్త ఇన్‌చార్జ్ వీసీలు

- ఉస్మానియాకు దాన కిశోర్ ▪ కాకతీయకు వాకాటి కరుణ
- రవీందర్ పదవి విరమణతో ఓయూలో సంబురాలు
- కేయూలో తాటికొండ అవినీతి అనకొండ అంటూ ఫ్లెక్సీ దహనం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో 10 యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్ చార్జ్ వీసీలను నియమించింది. సీనియర్ ఐఏఎస్ అధికారులను వైస్ ఛాన్సలర్(వీసీ)లుగా నియమిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

**కొత్తగా నియమితులైన వీసీలు వీరే...**

- ఉస్మానియా యూనివర్సిటీ దాన కిషోర్
- జేఎన్‌టీయూ బుర్రా వెంకటేశం
- కాకతీయ యూనివర్సిటీ కరుణ వాకాటి
- అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ రిజ్వీ
- తెలంగాణ యూనివర్సిటీ సందీప్ సుల్తానియా
- పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ శైలజ రామయ్యర్ మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# మరోసారి మోసపోవద్దు

**మొదటిపేజీ తరువాయి**



కేసీఆర్ ఉన్నప్పుడు పదేళ్ల పాటు కృష్ణానది ప్రాజెక్ట్ లను కృష్ణా రివర్ మేనేజ్ బోర్డుకు అప్పగించాలని ఒత్తిడి తెచ్చిన వారికి అప్పగించలేదన గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చిన నెల రోజుల్లోనే దొంగచాటుగా సంతకం పెట్టి కేఆర్ఎంబీ కి మన జుట్టును అప్పగించిందని మండిపడ్డారు.

నల్గొండ జిల్లాలో 30 వేల ఎకరాల పంట ఎండిపోతుంటే...ఒక్క తడి ఇవ్వకుండా కిందికి నాలుగున్నర టీఎంసీల నీళ్లు ఎట్ల పోయినయని కేటీఆర్ పశ్నించారు. ప్రశ్నించే గొంతు అని చెప్పుకునే మల్లన్న, పుల్లన్న దీనిపై ఒక్కసారైనా అడిగిండా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పరిస్థితి సిట్ అంటే సిట్టు, ఉస్కో అంటే ఉస్కో, డిస్కో అంటే డిస్కో. .. మీ జైవీర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఈ మల్లన్న మాట్లాడగలుగుతారా అని ప్రశ్నించారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటదో...రేవంత్ రెడ్డి మాటల్లో కూడా అంతే నిజాయితీ ఉందని.. 75 శాతం పండించే దొడ్డు వడ్లకు బోనస్ లేదంట. అంటే వీళ్ల మాటలు బోగస్ అని తేలిపోయిందన్నారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో కోటి 67 లక్షల మంది మహిళలకు రూ. 2500 లు ఇస్తున్నామని పచ్చి అబద్దాలు చెబుతున్నారని.. చేయని పనులను కూడా చేస్తున్నామని ఈ సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా చెప్పుకుంటోందని విమర్శించారు. 2014 లో ఐటీ ఉద్యోగులు ఉంటే 2023 చివరి నాటికి 10 లక్షల మంది ఉద్యోగులు అయ్యారుని.. 2023 నాటికి ఐటీ ఎగుమతులు ఐదు రెట్లు పెంచామన్నారు. పారిశ్రామిక రంగంలో కూడా ఎన్నో పెట్టుబడులు తెచ్చి దాదాపు 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ తప్పుడు హామీలు, యూట్యూబ్ తప్పుడు ప్రచారాల కారణంగా స్వల్ప తేడాతో ఓడిపోయామని.. పని చేసి కూడా మనం సరిగా చెప్పుకోలేకపోయాం. అందుకే ఓడిపోయామని విశ్లేషించారు. ఇలాంటి మోసపూరితమైన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఇప్పుడు అధికార స్వరాలు కాదు...ధిక్కార స్వరాలు కావాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చదువుకున్నాడో లేదో తెలియదు. గానీ బ్లాక్ మెయిలింగ్ చేసే తెలివి అయితే ఉందన్నారు. ఐఐటీలు, నిట్, ప్రభుత్వ సర్వీసులు, తెలంగాణ ఉద్యమం ఇలా అన్ని వర్గాల నుంచి బీఆర్ఎస్ లో నాయకులు ఉన్నారని.. బీఆర్ఎస్ లో చదువుకున్న వారికి అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. ఈ నెల 27 న విద్యావంతుడైన రాకేష్ రెడ్డి కి ఫస్ట్ ప్రియారిటీ ఓటు వేసి గెలిపించాలని కేటీఆర్ కోరారు.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న సీఎం,డిప్యూటీ సీఎం,తెలంగాణ ఇంచార్జి దీపా దాస్ మున్షి



సీఎంను కలిసిన గేయ రచయిత అందెశ్రీ సంగీత దర్శకుడు ఎమ్ ఎమ్ కీరవాణి బృందం

# పారిశ్రామిక విధానానికి ఆరు కొత్త పాలసీలు

**మొదటిపేజీ తరువాయి**

బాటలు వేశారని తెలిపారు. ఆయన వల్లే ఈ రోజు ఐటీ రంగం పురోగతిని సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, నేతలు హన్మంతరావు, జానారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం

తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతాన్ని అమోదిస్తూ కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఈ గీతాన్ని రచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే ఆ గీతం రాసిన అందెశ్రీకి కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా అందెశ్రీ ఈ గీతంలో మార్పులు చేసి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అమోదముద్ర వేసింది. ఆ గీతాన్ని సినీ సంగీత దర్శకుడు కీరవాణితో కంపోజింగ్ చేశారు. జూన్ 2న రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో.. ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది.ఈ కార్యక్రమానికి సోనియా గాంధీని చీఫ్ గెస్ట్ గా పిలవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆదివారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోనియాగాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

# తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొంటాం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో తెరిచిన వాటి కంటే ఈసారి 7,215 కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే తామే ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్న భట్టి, అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందంటూ దుయ్యబట్టారు. ఈ మేరకు గాంధీ భవన్లో మాట్లాడిన డిప్యూటీ సీఎం, భారత్ రాష్ట్ర సమితి నేతల తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని, తాము అలాంటి ధాన్యానికి కనీస మద్దతు ధర చెల్లించి కొంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరగకుండా చూస్తామని, చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ధాన్యం సేకరించిన అనంతరం మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్న ఆయన, అన్నదాతలెవరూ అధైర్యపడొద్దని, ధైర్యంగా, నిశ్చింతగా ఉండాలని కోరారు. మరోవైపు రూ.500 బోనస్ సన్న ధాన్యానికే అని విపక్షాలు విమర్శిస్తున్నాయన్న భట్టి విక్రమార్క, సన్న వడ్లకే రూ.500 బోనస్ అనలేదని అన్నారు. రూ.500 బోనస్ సన్న వడ్లతో మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు. రైతు అనుకూల నిర్ణయాలు ప్రతిపక్షాలకు మింగుడు పడటం లేదని, అన్నదాతల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరగడంతో అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆక్షేపించారు. అదంతా రాజీవ్ గాంధీ చలవే : మరోవైపు భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడేలా ప్రయత్నం చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దుష్టశక్తుల చేతిలో బలైపోయారని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో టెక్నాలజీ కమ్యూనికేషన్ రంగాన్ని ముందు చూపుతో ప్రధానిగా రాజీవ్ గాంధీ ఆచరణలో పెట్టారని, యువతను రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతున్నాయి? ఎంత ధాన్యం కొనుగోలు చేశాం? ఇలాంటి సమాచారం క్షణాల్లో తెలుసుకుంటున్నామంటే కారణం రాజీవ్ గాంధీ చూపిన మార్గమేనన్నారు. ప్రజా అవసరాలను తీర్చడంలో రాజీవ్ గాంధీ మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని వివరించారు.

# 10 వర్సిటీలకు కొత్త ఇన్‌చార్జ్ వీసీలు

**మొదటిపేజీ తరువాయి**





మహాత్మాగాంధీ యూనివర్సిటీ నవీన్ మిట్టల్
శాతవాహన యూనివర్సిటీ సురేంద్రమోహన్
పాలమూరు యూనివర్సిటీ నదీం అహ్మద్
జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ వర్సిటీ జయేష్ రంజన్

### తాటికొండ అవినీతి అనకొండ

గత కొంత కాలంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్ దిష్టిబొమ్మను విద్యార్థి సంఘాల నేతలు తగలబెట్టారు. "తాటికొండ అవినీతి అనకొండ" ఫ్లెక్సీని ఏర్పాటు చేసి..కేయూ ప్రధాన దారుల్లో శవయాత్ర నిర్వహించారు. అనంతరం కేయూ పరిపాలన భవనం వద్దకు చేరుకున్న విద్యార్థులు వీసీ దిష్టిబొమ్మను తగలబెట్టేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు విద్యార్థులను అడ్డుకొని దిష్టిబొమ్మను లాక్కెళ్లారు. దీంతో పోలీసులు, విద్యార్థి నాయకులకు మధ్య వాగ్వాదం నెలకొంది. పోలీసులతో వాగ్వాదానికి దిగిన విద్యార్థి సంఘాల నేతలు వారి నుంచి వీసీ దిష్టిబొమ్మను ఎత్తుకెళ్లి రోడ్డుపై దహనం చేశారు. కాగా వీసీపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే ఈ రోజు నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల వీసీల పదవీకాలం ముగిసింది. దీంతో ఇంచార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

### ఓయూలో స్వీట్లు పంచుకుని సంబరాలు

ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొ.రవీందర్ పదవీ విరమణ సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద విద్యార్థులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఇన్నాళ్లు తమ సమస్యలను పట్టించుకోవడంలో వీసీ విఫలం అయ్యారని పదవీ విరమణతో ఆయన భారీ నుంచి యూనివర్సిటీ బయటపడిందంటూ విద్యార్థులు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఓయూ పోలీసులు అరెస్ట్ చేశారు.

# రాష్ట్రంలో యూ ట్యాక్స్

**మొదటిపేజీ తరువాయి**

వేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వాటికి రశీదు ఇవ్వడం లేదన్నారు. ఇలా ఒక్కో క్వింటాల్ కు 10 నుంచి 12 కిలోలు కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. అధిక దాన్యం జోకడంతో వచ్చిన డబ్బులు ఎక్కడికి పోతున్నాయని ఏలేటి నిలదీశారు. సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్ రాష్ట్ర ప్రజల ఇబ్బందులను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని సూచించారు. కొల్లగొట్టిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఏమవుతున్నాయనేది సివిల్ సప్లయ్ కమిషనర్, శాఖ మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేవారు. దీనికి మంత్రి బాధ్యత వహిస్తారా? అధికారులు బాధ్యత వహిస్తారా? అని ఏలేటి ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్ కి వ్యవసాయం గురించి తెలియదనకుంటానని ఎద్దేవాచేశారు. సీఎంఆర్ కింద 25 వేల కోట్ల ధాన్యం రైస్ మిల్లర్ల వద్ద ఉందని, సీఎంఆర్ కు ధాన్యం ఇవ్వని రైస్ మిల్లులు ఎన్ని ఉన్నాయనే వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఎందుకు జాప్యం జరుగుతోందని ఆరా తీశారా? చర్యలు తీసుకున్నారా? అంటూ ధక్వజమెత్తారు. డిఫాల్టర్లుగా ఎన్ని రైస్ మిల్లులను గుర్తించారనే లెక్కలు చెప్పాలన ఆయన డిమాండ్ చేశారు. ఈ అన్ని అంశాలపై ముఖ్యమంత్రి అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేయాలని, తాము ఈ తప్పులను నిరూపిస్తామని ఏలేటి ధీమా వ్యక్తంచేశారు. ఇది సామాన్యుల రక్తాన్ని తాగే కుంభకోణమని ఏలేటి మండిపడ్డారు. స్టాక్ రైస్ మిల్లర్ల వద్ద ఉంటే ప్రభుత్వం వడ్డీ ఎందుకు కట్టాలని ఏలేటి ప్రశ్నించారు. ప్రభుత్వం వడ్డీ కడుతున్నది నిజం కాదా అని ఆయన నిలదీశారు. రైస్ మిల్లర్లతో మంత్రి కుమ్మక్కయ్యారని, రూ.450 కోట్లు రైస్ మిల్లర్లు ఆయనకు చెల్లించారని, ఇది మొత్తం రూ.950 కోట్ల కుంభకోణంగా ఆరోపించారు. రాష్ట్రంలో శాఖల వారీగా ఎవరికి వారుగా టోల్ గేట్లను ఏర్పాటు చేశారని, ఇది కేవలం సివిల్ సప్లయ్ టోల్ గేట్ మాత్రమేనని, ఇతర శాఖల టోల్ గేట్లు కూడా బయట పెడతామని మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అమ్ముతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రీసైక్లింగ్ చేస్తున్న బియ్యాన్ని టెస్ట్ చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలైనా చేసిందా? అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని అంటోందని, సన్న బియ్యాన్ని కేవలం ఒక్క నల్లగొండ జిల్లాలోనే పండిస్తారని, మంత్రి ఉత్తమ్ కేవలం తన జిల్లాకు న్యాయం జరిగితే చాలని భావిస్తే సరిపోదని విమర్శలు చేశారు. తెలంగాణ మొత్తం దొడ్డు బియ్యం పండిస్తారని ఆయన చెప్పారు. కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల్లో.. కోటి 15 లక్షల టన్నులకు బోనస్ ఇవ్వరనేది స్పష్టంగా అర్థమైందన్నారు. సన్నాలకే బోనస్ ఇస్తామనే విషయాన్ని పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎందుకు చెప్పలేదని ఏలేటి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. అంటే 5 శాతం మంది రైతులకే లబ్ధి జరుగుతుందని, 95 శాతం రైతుల పరిస్థితి ఏంటని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. దీనిపై మరోసారి రివ్యూ చేసుకుంటే మంచిదని సూచించారు. కాంగ్రెస్ తీరు చూస్తుంటే.. కేసీఆర్, కాంగ్రెస్ కలిసే సంసారం చేసినట్లుగా ఉందని విమర్శలు చేశారు.

### సందేశ్‌ఖాలీలో మహిళల దుస్థితి చూసి

# హృదయం ముక్కలైంది

**మొదటిపేజీ తరువాయి**

మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సందేశ్‌ఖాలీ బాధితురాలు బీజేపీ అభ్యర్థి రేఖా పాత్రతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడడాన్ని దీదీ తప్పుపట్టారు. బీజేపీ పాలనలో మహిళల భద్రత ప్రపంచంలోనే అత్యంత దారుణంగా ఉందని దీదీ ఆరోపించారు. సందేశ్ఖాలీలోని మహిళలు అవమానానికి గురైనందుకు తాను చింతిస్తున్నానని, తనహృదయం బాధతో నిండిపోయిందని, మహిళల గౌరవంతో ఎవరూ ఆడుకోకూడదని మమత అన్నారు.

### ఇదంతా బీజేపీ కుట్ర

వీడియోలు బహిర్గతం అవ్వకపోతే, బీజేపీ కుట్రలు ఎలా పన్నుతుందో ఎవరికీ అర్థం కాకపోయేదని మమతా అన్నారు. బసీర్‌హాట్ లోక్‌సభ స్థానం నుంచి తమ అభ్యర్థి హాజీ నూరుల్ గెలిచిన వెంటనే, తొలుత తాను సందేశ్‌ఖాలీలోనే పర్యటిస్తానని మమతా హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎవరికైనా ఫోన్ చేయవచ్చని, కానీ ఆయన సందేశ్‌ఖాలీలోని రేఖకు ఫోన్ చేసి దీన్ని రాజకీయం చేశారని మమత మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో మహిళలపై అత్యధికంగా దాడులు జరుగుతున్నాయని ఆమె గుర్తు చేశారు. బంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఘటనకు సంబంధించి అధికార టీఎంసీ వారం రోజులుగా వీడియోలు విడుదల చేస్తూ బీజేపీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తాజాగా మరో వీడియో వెలుగులోకి వచ్చింది. ఇందులో బీజేపీ సందేశ్‌ఖాలీ మండలాధ్యక్షుడిగా చెప్పుకుంటున్న గంగాధర్ కయాల్ మాట్లాడారు. సందేశ్‌ఖాలీ ఘటనలో లైంగికదాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ స్థానిక నేత సత్రాప్ షాజహాన్ షేక్, ఆయన అనుచరులకు వ్యతిరేకంగా ఆందోళనలో పాల్గొన్న 70 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున ఇచ్చినట్టు పేర్కొన్నారు. 30శాతం మంది మహిళలు ఉండే 50 బూత్‌లలో పంపిణీ చేసేందుకు తమకు రూ.2.5 లక్షలు అవసరమయ్యాయని గంగాధర్ ఆ వీడియోలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సంతృప్తికరంగా డబ్బులు ఇచ్చి ఆందోళనలో ముందు ఉంచి పోలీసులతో తలపడేలా చేయాలని ఆయన చెప్పడం ఆ దృశ్యాల్లో వినిపించింది. దీనిపై మమత తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ కుట్రలను గమనించాలని ప్రజలకు సూచించారు.

# రేవ్ పార్టీలో నటి హైమ ఉంది

- మంత్రి కాకాణికి క్లీన్ చిట్
- నటి హేమ వీడియోపై దర్యాప్తు
- బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

బెంగళూరులోని నగర శివారు ప్రాంతంలోని ఓ ఫామ్హౌస్లో నిర్వహించిన రేవ్ పార్టీ కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద్ తెలిపారు. ఈ విషయంపై బెంగళూరు సిటీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రేవ్ పార్టీలో తెలుగు సహాయ నటి హైమ కూడా పాల్గొన్నారని చెప్పారు. అయితే ప్రజాప్రతినిధుల ప్రమేయం మాత్రం లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్ మాట్లాడుతూ సీసీబీ పోలీసులు, స్థానిక పోలీసులు నగర శివారు ప్రాంతంలో పార్టీ జరుగుతుందని తెలిసి దాడులు నిర్వహించారని తెలిపారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ సహాయం తీసుకున్నట్లు వివరించారు. ఈ పార్టీలో వంద మందికి పైగా పాల్గొన్నారు. ఈ దాడిలో మత్తు పదార్థాలను గుర్తించామన్నారు. కొందరు తాము వాడుతున్న డ్రగ్స్ను స్విమ్మింగ్ పూల్తో పాటు ఇతర ప్రాంతాల్లో విసిరేశారని వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలక్ట్రానిక్ సిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ సంఘటన స్థలం బెంగళూరు రూరల్లోని హెబ్బగోడి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో కేసును అక్కడకు బదిలీ చేస్తామని బెంగళూరు నగర కమిషనర్ దయానంద్ తెలిపారు.



### మంత్రి కాకాణికి క్లీన్ చిట్

రేవ్ పార్టీలో ఏపి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారంటూ వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. పార్టీలో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి చెందిన ఎంఎల్ఏ స్టిక్కర్‌తో కారు దొరికినప్పటికీ ఆయన కానీ, ఆయన సన్నిహితులు కానీ పార్టీలో లేరని స్పష్టం చేశారు. ఈ రేవ్ పార్టీలో అసలు రాజకీయ నాయకుల ప్రమేయం లేదని తేల్చి చెప్పారు.

### నటి హేమ వీడియోపై దర్యాప్తు :

ఆ పార్టీలో తాను లేనని సహాయ నటి హేమ సోమవారం ఒక వీడియోను విడుదల చేశారు. అయితే ఆ వీడియో ఎక్కడి నుంచి ఆమె తీశారో తెలియడం లేదని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్ అన్నారు. ఈ విషయంపై కూడా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అలాగే పార్టీలో పాల్గొన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలమన్నారు. అందుకు సంబంధించిన నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ స్పష్టం చేశారు.

# వారణాసిలో వార్ వన్ సైడే..



**మొదటిపేజీ తరువాయి**

టు డోర్ ప్రచారం చేశారు. పలు తెలుగు సంఘాల ప్రతినిధులతో సంజయ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ వారణాసిలో ఉన్న ప్రతి ఒక్కరూ మోడీ అభిమానులేనని, వారంతా కచ్చితంగా కమలం గుర్తుకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అయితే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలని తెలుగు సంఘాల ప్రతినిధులను కోరారు. మోడీకి భారతదేశంలోనే అత్యధిక మెజారిటీ రావాలంటే అత్యధిక పోలింగ్ నమోదు కావాలని పేర్కొన్నారు. సోనార్ పుర లో మహిళా బృందంతో బండి సంజయ్ భేటీ సందర్భంగా కాశీలోని ప్రతి ఒక్క మహిళ మోడీకే ఓటు వేస్తారని బృందంలోని మహిళలు సంజయ్ కు వివరించారు. అదే ధీమాతో కూర్చోకుండా ఇంట్లో వాళ్ళతో పాటు ఇరుగుపొరుగు వారితోనూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మహిళలదేనని సంజయ్ వారికి సూచించారు. శ్రీరామ తారక ఆంధ్రా ఆశ్రమంలో వారణాసి తెలుగు సమితి కార్యదర్శి వీవీ సుందరశాస్త్రితోనూ బండి భేటీ అయ్యారు. పలు మఠాలు, సత్రాల్లో తెలుగు సంఘాలతో జరిగిన సమావేశాల్లో స్థానిక కార్పొరేటర్ ముఖర్జీ, బీజేపీ నాయకులు గజానంద్ జోషి, మహేష్ బాబు, పాఠక్ తో పాటు హైదరాబాద్ నుంచి వెళ్లిన బీజేపీ నాయకులు గీతా మూర్తి, బొమ్మ జయశ్రీ, ఉమారాణి, సంగప్ప, విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.

# కండ్లు చెదిరేలా ఏసీపీ ఆస్తులు



**మొదటిపేజీ తరువాయి**

అశోక్‌నగర్‌లోని ఆయన ఇల్లు, ఆఫీసు కేబిన్ సహా 10 చోట్ల తనిఖీలు చేస్తున్నారు. విశాఖలోని ఆయన బంధువుల ఇళ్లలోనూ ఈ దాడులు చేశారు. ఏసీపీ సన్నిహితులు, బంధువులు ఇళ్లలోనూ దాడులు చేస్తోంది ఏసీబీ. గతంలో ఆయన ఇబ్రహీంపట్నం ఏసీపీగా పనిచేశారు. డబుల్ మర్డర్ నిందితుడు మట్టారెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నాడని ఉమామహేశ్వరరావుపై అభియోగాలు ఉన్నాయి.

ఉమామహేశ్వరరావు ఇంట్లో ఇంకా ఏమేమి దొరికాయన్నదానిపై ఏసీబీ అధికారులు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇంకా సోదాలు సాగుతున్నాయి. ఆయన దర్యాప్తు చేసిన కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం..ఉద్దేశపూర్వకంగా నిందితుల్ని వదిలి పెట్టడం వంటివి చేశారన్న ఆరోపణలు బలంగా ఉండటంతో వాటన్నింటినీ వెలికి తీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆయనతో పాటు ఆయన బంధువుల ఇళ్లల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున నగదు దొరికిందని ప్రచారం జరుగుతోంది.కనీసం రూ. యాభై లక్షల రూపాయల నగదు తో పాటు పెద్ద ఎత్తున ఆస్తుల డాక్యుమెంట్లు కూడా సీజ్ చేసినట్లుగా తెలుస్తోంది.

సందీప్ రావు విషయంలోనూ ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది. ఆయన ఆస్తి పత్రాలు ఉమామహేశ్వరరావు దగ్గర ఎందుకు ఉన్నాయో విచారణ జరిపే అవకాశం ఉంది. సందీప్ రావుపైన కూడా డిపార్టుమెంట్ లో అనేక ఆరోపణలు ఉండటంతో ఆయనపైనా దాడులు నిర్వహించి.. సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏసీబీ యాక్టివ్ గా పని చేస్తోంది. హెచ్ఎండీఏ అధికారిగా పని చేసిన బాలకృష్ణను పట్టుకోవడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రియల్ ఎస్టేట్ మాఫియా గురించి అనేక వివరాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు ఏసీపీని అరెస్టు చేయడం.. ఆయన కూడా రియల్ ఎస్టేట్ మోసానికి చెందిన కేసును విచారణ జరుపుతూండటంతో... కీలక విషయాలు వెలుగులోకి వస్తాయన్న ప్రచారం జరుగుతోంది.



# జాతీయ విద్యావిధానానిది కీలకపాత్ర

- నూతన బోధనా పద్ధతులకు ఎన్ఈపీని అనుసంధానం చేయాలి
- సీఐఎస్సీఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జోసెఫ్ ఇమ్మాన్యుయల్

**విశాలభారతి,హైదరాబాద్ :**



భవిష్యత్ విద్యను రూపొందించడంలో జాతీయ విద్యావిధానానిది కీలక పాత్ర అని కౌన్సిల్ ఫర్ ద ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్(సీఐఎస్సీఈ) చీఫ్ ఎగ్జిక్యూటివ్, కార్యదర్శి డాక్టర్ జోసెఫ్ ఇమాన్యుయెల్ అన్నారు. హైదరాబాద్‌లోని హబ్సిగూడలో సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్‌లో సీఐఎస్సీఈ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా ఆయనకు సీఐఎస్సీఈ ప్రాంతీయ కార్యదర్శి సుందరి స్వాగతం పలికారు. ఈ మీటింగ్ కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సీఐఎస్సీఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జోసెఫ్ ఇమాన్యుయెల్ మాట్లాడుతూ.. సమగ్ర అభివృద్ధి, నూతన బోధనా పద్ధతులను ప్రోత్సహించడానికి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ2020 మార్గదర్శకాలను అనుసంధానం చేయాలని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విద్యాప్రమాణాలను మెరుగుపరచడానికి జరుగుతున్న సహకారంపై సుందరి చేస్తున్న కృషిని ఆయన వివరించారు. కాగా ఈ సమావేవంలో ఎన్ఈపీ2020ని సమర్థంగా అమలు చేయడంపై ప్రధానోపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని సంస్థలు విద్యారంగంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేయాలని నిర్ణయించారు.



# ప్రజలతో ఛీకొట్టించుకున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి

- అక్రమంగా ప్రభుత్వం డబ్బులు వసూలు చేస్తుంది
- ఈటల రాజేందర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ఛీకొట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ అక్రమ డబ్బులు వసూలు చేసిందని విమర్శించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా నే స్వయంగా ఆర్ఆర్ ట్యాక్స్ గురించి చెప్పారంటే.. రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ వాళ్లు ఆవురావురుమన్నట్లుగా ఉన్నారని ఈటల రాజేందర్ అన్నారు. ఎప్పటివరకు అధికారంలో ఉంటామో తెలీదని.. వీలైనంత తొందరగా అంతా సర్దుకుని పెట్టుకుంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో బిల్డింగ్ పర్మిషన్ కావాలంటే కాంగ్రెస్ వాళ్లకు సపరేట్ ఫీజు కట్టాల్సి వస్తుందని.. లేదంటే పర్మిషన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రజలు భిక్ష పెడితే రేవంత్‌రెడ్డికి సీఎం పదవి వచ్చిందని తెలిపారు. ప్రజలు దెబ్బకొడితే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని స్పష్టంచేశారు.



# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వార్షికోత్సవం

**నల్లకుంట,విశాలభారతి:**

పండితుల వేద మంత్రాలతో భక్తుల భక్తి శ్రద్ధల మధ్య అడిక్మెట్ వీరాంజనేయ స్వామి 11వ విగ్రహ వార్షికోత్సవం ఆలయంలో ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ నేతృత్వంలో మంగళవారం జరిగిన వార్షికోత్సవంలో పండితులు కొండపాక నరసింహాచార్యులు హాజరై వేదమంత్రాలతో హోమం నిర్వహించి ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకం ఆకు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మధుసూదన్, ప్రభాకర్ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయండి

- తర్వాత సంబురాలకువెళ్లండి
- ప్రజలను ఇబ్బందులు పడ్తుంటే మళ్లీ దశాబ్ధి ఉత్సవాల .?
- కాంగ్రెస్ పార్టీవి అన్నీ బోగస్ మాటలే..
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**విశాలభారతి,హైదరాబాద్ ;**



రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేరక ఒక ప్రక్క రైతులు మరో ప్రక్క సాధారణ ప్రజానీకం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీవి అన్నీ బోగస్ మాటలే.. ప్రజలను దగా చేయడమే వారి ఉద్దేశమన్నారు . ఎన్నికల ముందు రైతులు ఎంత ధాన్యం పండించినా వరిపంటకు రూ.500 బోనస్ ఇస్తామన్నరు.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే దగా చేస్తున్నరని పేర్కొన్నారు . రాష్ట్రంలో దొడ్డు వడ్లు పండించే మెజార్టీ రైతులకు మొండిచెయ్యి చూపించారన్నారు . అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసిందని విమర్శించారు . కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతుంటే ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేదన్నారు . ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా అని ఒక్క పైసా ఇవ్వలేదన్నారు . వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని అది ఇవ్వలేదన్నారు . ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆగస్టు పేరుతో పంగనామం పెట్టాలని చూస్తున్నరని ఆరోపించారు . జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను (దశాబ్ధి ఉత్సవాలు) నిర్వహించేందుకు సోనియా గాంధీని ఆహ్వానిస్తామని నిన్నటి కేబినెట్ మీటింగ్ లో తెలిపారని .. కాంగ్రెస్ నిర్వహించేది దశాబ్ధి ఉత్సవాలా..? దశ దిశ లేని కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ఉత్సవాలు ..? నిర్వహిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు . అసలు సోనియా గాంధీ గారిని ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు . సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ ఉద్యమం సాకారమైంది. కాని, ఉద్యమాన్ని ఎప్పటికప్పుడు తమ ఖాతాలో వేసుకుంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయ క్రీడ ఆడుతుంటటం సిగ్గుచేటన్నారు . ప్రజల సమస్యలు తీర్చకుండా, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . కేవలం స్వార్థపూరిత రాజకీయాల కోసం ప్రజలను సెంటిమెంట్ అస్త్రంగా వాడుకోవాలనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు

# ఐఐటీ చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్

- అన్ని అర్హతలు ఉన్న వారికి ఆర్థిక భరోసా
- ఐఐటీ కాన్పూర్ అందిస్తున్న స్కాలర్‌షిప్స్, బెనిఫిట్స్



**విశాలభారతి ప్రత్యేకం:**

ఐఐటీల్లో చదవాలని చాలా మంది విద్యార్థులు కలలుగంటారు. సీటు వచ్చిన వారికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉంటాయి. ఐఐటీల్లో చేరాలంటే కఠినమైన జేఈఈ, గేట్ పరీక్షలు రాయాలి. వీటిలో టాప్ స్కోర్ సాధించిన వారికే ప్రధాన సంస్థల్లో అడ్మిషన్ వస్తుంది. అయితే, ఐఐటీల్లో చదువుకోవడం కాస్త ఖర్చుతో కూడుకున్న పని. ఫీజులు కాస్త ఎక్కువగా ఉంటాయి. దీంతో అన్ని అర్హతలు ఉండి కూడా ఆర్థికంగా వెనుకబడిన వారికి నిరాశే మిగులుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఐఐటీ కాన్పూర్ వివిధ స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది.

### మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్

ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థుల కోసం ఐఐటీ కాన్పూర్ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్ అందిస్తోంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.4.50 లక్షలు లోపు ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌నకు అర్హులు. దీనికి సెలక్ట్ అయిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. దీంతో పాటు ప్రతి నెల రూ.1,000 విద్యార్థుల ఖాతాల్లో జమవుతుంది.

### ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లో 10 వేల లోపు ర్యాంకు పొందిన విద్యార్థులు ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హులు. ఈ స్కీమ్‌కి ఎంపికైతే విద్యార్థులకు ఏటా రూ.30 వేల స్టైఫండ్ అందుతుంది. దీంతో పాటు ప్రతి సెమిస్టర్‌కు రీసెర్చ్ కోసం రూ.20 వేలు ఇస్తారు.

### ఫ్రీ బేసిక్ మెస్ స్కాలర్‌షిప్

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద విద్యార్థులకు బేసిక్ మెస్ బిల్లుపై మినహాయింపు లభిస్తుంది. రూ.4.5 లక్షల లోపు కుటుంబ వార్షిక ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థులు దీనికి అర్హులు. ఎంపికైన వారికి ప్రతి సంవత్సరం అయ్యే ఫుడ్, అకామడేషన్ ఖర్చులను ఈ స్కాలర్‌షిప్ భరిస్తుంది.

### స్పోర్ట్స్ స్కాలర్‌షిప్

స్పోర్ట్స్ లో చురుగ్గా ఉండే విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తిస్తుంది. ఐఐటీలో స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ని లీడ్ చేసే వారు అప్లై చేసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 స్టైఫండ్ అందుతుంది. సంవత్సరం పాటు ప్రతి నెల ఈ మొత్తం స్టూడెంట్ ఖాతాలో జమవుతుంది.

### డోనార్ స్కాలర్‌షిప్

ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థుల కోసం ఐఐటీ కాన్పూర్ డోనార్ స్కాలర్‌షిప్ అందిస్తోంది. వివిధ విభాగాల్లో సంతృప్తికరమైన ప్రదర్శన ఉన్న విద్యార్థులు దీనికి సెలెక్ట్ అవుతారు.

**ప్రత్యేక కమిటీ**

**ఈ స్కాలర్‌షిప్స్ కోసం ఐఐటీ కాన్పూర్ ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించింది. ఐఐటీలోని సెనేట్ స్కాలర్‌షిప్స్ అండ్ ప్రైజెస్ కమిటీ.. విద్యార్థుల స్కాలర్‌షిప్ ప్రాసెస్ నిర్వహిస్తోంది. ఐఐటీ కాన్పూర్ అందించే స్కాలర్‌షిప్‌లు, అవార్డులు, ప్రైజులకు అర్హత ఉన్న విద్యార్థులను ఈ కమిటీ ఎంపిక చేస్తుంది. స్టైఫండ్ కోసం ఏయే విద్యార్థులు అర్హులు, అప్లై చేసుకునే విధానం, ఎంపిక ప్రక్రియ, తదితర వివరాలు తెలుసుకోవడానికి సంస్థ వెబ్‌సైట్ iitk.ac.in చెక్ చేయవచ్చు.**



# మహిళల కంటే పురుషుల్లోనే షుగర్ ఎక్కువ

**సిడ్నీ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడి**

**విశాలభారతి జాతీయం:**

షుగర్ సమస్యతో బాధ పడుతున్న మహిళలతో పోలిస్తే పురుషులు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఎక్కువని సిడ్నీ యూనివర్సిటీ పరిశోధనలో తేలింది. 45 ఏండ్లు పైబడిన 25,713 మందిని పదేండ్ల పాటు పరిశీలించామని వారు తెలిపారు. వీరంతా టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌తో బాధ పడుతున్నవారేనని చెప్పారు. వీరిలో 44 శాతం మంది పురుష రోగుల్లో గుండె సంబంధిత సమస్యలున్నాయని, మహిళా రోగుల్లో ఇది 31 శాతంగా ఉందని చెప్పారు. కిడ్నీలు, కాళ్ల సంబంధిత అనారోగ్య సమస్యలు కలిగినవారు పురుష డయాబెటిక్ రోగులు 55 శాతం ఉండగా, మహిళా రోగుల్లో 47 శాతం ఉన్నారు. పురుష రోగులకు 14 శాతం ఎక్కువగా కంటి చూపు సమస్యలు వచ్చే అవకాశముందని పరిశోధకులు పేర్కొన్నారు.



# శ్రీవారి దర్శనార్థం తిరుమల చేరుకున్న సీఎం రేవంత్

## స్వాగతం పలికిన ఈవో

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

శ్రీవారి దర్శనార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి నగర్లోని రచన అతిథి గృహం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. కాగా మంగళవారం రాత్రి తిరుమలలో రేవంత్ రెడ్డి బస చేయనున్నారు. మనవడికి పుట్టు వెంట్రుకల మొక్కుబడిని స్వామివారికి తీర్చనున్నారు. అనంతరం బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని తిరుగు ప్రయాణం కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు బయల్దేరడంతో, నేటి ఆయన కార్యక్రమాలన్నీ రద్దయినట్లు రాష్ట్ర సీఎం కార్యాలయం పేర్కొంది. బుధవారం ఉదయం స్వామివారిని దర్శనానంతరం హైదరాబాద్‌కు తిరిగి వెళ్తారు.

# మూడు సెకన్లలోనే కాటేసిన మృత్యువు

**టూవీలర్‌పై కూలిన భారీ వృక్షం.. స్పాట్‌లో మృతి**

**విశాలభారతి హైదరాబాద్:**



మనిషి మరణం ఎప్పుడు, ఏలా వస్తుందో తెలియదు. కన్నుమూసి తెరిచేలోపే మనిషి మాయమైపోతున్నాడు. అలాంటిది కేవలం మూడు సెకన్లలోనే మనిషిని మృత్యువు కాటేసింది. సికింద్రాబాద్ బొల్లారంలోని కంటోన్మెంట్ ఆసుపత్రిలో ఉన్నట్టుండి ఓ భారీ చెట్టు కూలిపోయింది. అదే సమయంలో చికిత్స కోసం ఆసుపత్రి లోపలికి టూవీలర్‌పై వస్తున్న భార్యాభర్తలపై అది పడిపోయింది. స్పాట్ లో భర్త ప్రాణాలు కోల్పోగా.. భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.
బైక్ నడుపుతున్న రవీందర్ చెట్టు కూలిపోతుందన్న విషయాన్ని గమనించలేదు. ఏమాత్రం చెట్టు ఒరిగిపోతున్నట్టు చూసినా ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేవారేమో..! మూడే మూడు సెకన్ల గ్యాప్‌లో అంతా జరిగిపోయింది. ఆ కుటుంబం టూవీలర్‌పై ఆస్పత్రి లోపలికి రావడం.. అదే సమయంలో చెట్టు కూలిపోవడం.. అంతా క్షణాల్లో జరిగిపోయింది. ఈ విషాదం సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. చెట్టుకూలిన ఘటనలో రవీందర్ స్పాట్‌లోనే చనిపోయారు. ఆయన భార్య సరళ పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. సరళాదేవి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. భార్యాభర్తలకు జరిగిన ఈ ప్రమాదంతో తీవ్ర విషాదం నెలకొంది.

# భార్య అందం.. భర్తకు అనుమానంగా మారింది

**అనుమానం ఎక్కువై భార్య ప్రాణాలు తీసిన భర్త**

**విశాలభారతి క్రైం:**



భార్య అందంగా ఉండడమే ఆమె పాలిట శాపమైంది. ఇష్టపడి పెళ్లి చేసుకున్న భర్తే భార్యపై అనుమానం పెంచుకుని.. ఆమెను కడతేర్చాడు. ఈ దారుణమైన ఘటన హైదరాబాద్ ఉప్పల్‌లోని బ్యాంక్ కాలనీలో జరిగింది. జనగామ జిల్లాకు చెందిన రమేశ్, కమల(29) దంపతులు.. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కి వచ్చారు. ఉప్పల్‌లోని బ్యాంక్ కాలనీలో నివాసముంటున్నారు. వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగింది. హాయిగా సాగిపోతున్న వీళ్ల దాంపత్యంలోకి అనుమానం అనే పెనుభూతం ఎంటరైంది. ఇక అప్పటి నుంచి వాళ్ల జీవితం మొత్తం రివర్స్ అయ్యింది. భార్య అందంగా ఉండటం.. ఉద్యోగ రిత్యా రమేశ్ ఆఫీసులో ఎక్కువ సమయం ఉండాల్సి రావటంతో.. తన భార్య వేరే వాళ్లతో వివాహేత సంబంధం పెట్టుకుందోమోనన్న అనుమానం పెంచుకున్నాడు. అది కాస్త రోజు రోజుకు పెరిగిపోయి.. తరచూ భార్యతో గొడవపడేవాడని స్థానికులు చెప్తున్నారు. సోమవారం రోజు కూడా ఇద్దరి మధ్య ఇదే విషయంలో గొడవ జరిగింది. దీంతో.. తీవ్ర ఆగ్రహానికి లోనైన రమేష్ అర్ధరాత్రి సమయంలో కమలను గొంతు నులిమి చంపేశాడు. అనంతరం.. పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయాడు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కమల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలను నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని సమర్పించారు. శోభాయాత్రలో శివసత్తుల, పోతురాజుల బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రత్యేక విన్యాసాలు ఆలరించాయి.





# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి

**ధర్పల్లి విశాల భారతి,:** ధర్పల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని మొదటగా ఆలయంలో యజ్ఞ హోమల తో వేద పండితులతో పూజ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి వసతి కల్పించామన్నారు. మండలం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుడయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగయోళ్ళ గంగారెడ్డి, కచ్చ కాయల బాలు, మంచికంటి ప్రశాంత్, మచ్చ నారాయణ, దాసరి గంగరాజం, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విదేశీ పర్యటనలో ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్ ,విశాల భారతి.** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అమెరికా పర్యటన లో బాగంగా న్యూ జెర్సీ నగరంలో ఎన్అర్ఐ బీజేపీ నాయకులు, ఇతర ఎన్అర్ఐ లతో సమావేశం కావడం జరిగింది. దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు విదేశాల్లో ఉంటున్న భారతీయుల కోసం మోడి చేస్తున్న పనులు వివరించడం జరిగింది. పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని అలాగే ఆర్మూర్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి కోసం ఎన్అర్ఐ లు ముందుకు రావాలని,నిరుద్యోగ యువతకు ఉపాధి కలిగేలా ఆలోచనలు పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ద్వారా తోడ్పాటు అందేలా చూస్తామని అని రాకేష్ రెడ్డి తెలిపారు.



# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ..

- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి విశాల భారతి:** నిరుపేదల అభివృద్ధి కోసం కృషిచేసిన కృషివల్లుడు రాజీవ్ గాంధీ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం దివంగత మాజీ ప్రధాని రాహుల్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులను పరామర్శించి వారి యోగక్షేమంగా తెలుసుకొని పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక భారత పునర్మానంలో ముందుచూపుతోనే ఐటి రంగాన్ని నెలకొల్పి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసిన మహానేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బ్రహ్మచారి, పూజారి వెంకటస్వామి, సత్యనారాయణ, మన్యం, గాంధీ, హరీష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.





# భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- **స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న ఈవీఎం లపై ప్రత్యేక నిఘా ఉంచాలి**
- **స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరిశీలన**
- **జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**పటాన్ చెరు,విశాలభారతి:** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మంగళవారం పటాన్ చెరు సమీపంలోని రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో, స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డు లను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్టంగా ఉండాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి రవీంధర్ రెడ్డి, సర్వెయర్ కోటేశ్వరావు, ఎఆర్ఓ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఎల్బీనగర్ విశాలభారతి:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చైతన్యపురిలో ఆయన విగ్రానికి ఘన నివాళి ఎల్బీనగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాము మహేందర్ యాదవ్ ,దయాకర్ విజయ్ రెడ్డి అర్పించారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కోడూరి శ్రీనివాస్ , నరేష్ , ఉషాన్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులను బలవంతంగా తొలగింపు

- **జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం**
- **భాదిత నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం**

**కూకట్ పల్లి,విశాలభారతి:** పొట్ట కోటి కోసం అనేక మంది నిరుపేదలు గత 30 సంవత్సరాలుగా వీధి వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై అధికారులు కర్కషంగా వ్యవహరించి సోమవారం ఫుట్ పాత్ ఆక్రమణ పేరిట ఎటువంటి సమాచారం లేకుండా సుమారు 200 కుటుంబాలకు చెందిన వ్యాపారాలను తొలగించారు. విషయం తెలుసుకున్న స్థానిక కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఇలాంటి చర్యలకు పాల్పడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్కనే ఉన్న బడా వ్యాపారస్తుల మాల్స్ కు కొమ్ము కాసే విధంగా స్థానిక ట్రాఫిక్ సిఐ తో పాటు జీహెచ్ఎంసీ అధికారులు వారికి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే కిందిస్థాయి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి దీనిపైన తగు చర్యలు చేపట్టకపోతే బాధిత కుటుంబాలకు తాను అండగా ఉండి వారి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కోడ్ ముగిశాక ఎక్సైజ్ శాఖ మరింత ప్రక్షాళన

- గత ప్రభుత్వ అక్రమాలను ఒక్కోదాన్ని సరిచేస్తున్నాం
- మద్యం కొరత ఉంటే ప్రజలకు నష్టం లేదు
- కొత్త బ్రాండ్లకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు : మంత్రి జూపల్లి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



గత ప్రభుత్వం పదేళ్లపాటు టెండర్లు లేకుండా ఒక్కరికే హోలోగ్రామ్ తయారీని అప్పగించిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం చేసిన అక్రమాలను ఒక్కోదాన్ని సరిచేసుకుంటూ వెళ్తున్నామని చెప్పారు. బ్రూవరీల నుంచి స్టాక్ పక్కదారి పట్టకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్లోని గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చాలా శాఖల్లో బిల్లులు పెండింగ్ పెట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. మద్యం కొరత ఉంటే ప్రజలకు నష్టం లేదని స్పష్టం చేశారు. గతంలో పైరవీలు, ముడుపులు ఉంటే తప్ప బదిలీలు జరిగేవి కావని ఆరోపించారు. ఇప్పుడు పైరవీలు, ముడుపులు లేకుండా పోర్టల్ ద్వారా బదిలీలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల మాటలు ఉన్నాయని చెప్పారు.

### కొత్త బ్రాండ్లకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు

ఎన్నికల కోడ్ ముగిశాక ఎక్సైజ్శాఖను మరింత ప్రక్షాళన చేస్తామని తెలిపారు. కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేయలేదు, తాము పరిశీలించలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి వివరణ ఇచ్చారు. మద్యం సరఫరాలో బ్లాక్ మార్కెటింగ్ను పటిష్ఠంగా నివారిస్తున్నామని వెల్లడించారు. మద్యం విక్రయాలు తగ్గితే ప్రభుత్వానికే నష్టమని, ప్రజలకు కాదని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే టానిక్ మద్యం దుకాణాలకు గత ప్రభుత్వం ఇచ్చిన పన్ను మినహాయింపును రద్దు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. వ్యాట్ , ఎక్సైజ్ డ్యూటీకి మధ్య తేడా ఉందని తెలిపారు.



# రహదారుల వెంట ఆగని రసాయన వ్యర్థాల పోత

- **కంపు కొడుతున్న జాతీయ రహదారులు**
- **ఇబ్బంది పడుతున్న వాహనదారుల వ్యవసాయ కూలీలు**
- **పట్టించుకోని అధికారులు.**

**మోతె,విశాలభారతి :** రసాయనాలు ఇతర పరిశ్రమల నుంచే వచ్చే ప్రమాదకర వ్యర్థాలను జాగ్రత్తగా నిర్వీర్యం చేయాలి. ఎక్కడ పడితే అక్కడ పారబోస్తే భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. ఇదిలా ఉండగా సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారి వెంట మార్గం మధ్యలో రసాయన వ్యర్థ పదార్థాలను పోస్తున్నారు. దీంతో వాహనదారులు, వ్యవసాయ కూలీలు, దుర్వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై ఉదయం 6 గంటల సమయంలో రసాయన వ్యర్థాల వాహనాలు పార్కింగ్ చేసి కుళ్ళిపోయిన రసాయన పూర్తిగా రోడ్ల పక్కన పారబోయడంతో అటుగా వచ్చిన ప్రతి ఒక్క వాహనదారులు, వ్యవసాయ కూలీలు ,ముక్కు మూసుకొని పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అనునిత్యం లారిలలో, డీసీఎంలలో కుళ్లిపోయిన రసాయన వ్యర్థ పదార్థాలను తెచ్చి రహదారుల వెంట కార్చడంతో నిత్యం ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఆరోగ్య సమస్యలు తెచ్చి పెడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.రోజుల తరబడి రోడ్ల పక్కన వ్యర్థాలు పోసి రాహదరులను దుర్వాసన పెడుతూ వచ్చి పోవుట సమయం లో చెడు గాలిని పీల్చడం తో ఊపిరితిత్తు లకు ఇన్ఫెక్షన్ చోకి రోగాల బారిన పడటం తో పేదలు,మధ్య తరగతి ప్రజల,ఆరోగ్యం పై తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉంది.ప్రతి రోజు పదుల సంఖ్యలో వాహనాలు రోడ్ల పక్కన అపేసి కుళ్ళి పోయిన రసాయన వ్యర్థాల పోయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు తెలియజేశారు. ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడిన వాహనల డ్రైవర్ల పై తక్షణమే అధికారులు స్పందించి కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తల్లిదండ్రులు జన్మనిస్తే...
# ఓయూ పెంచి పెద్ద చేసింది

- **ఓయూతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న వీసీ ప్రొఫెసర్ రవీందర్**
- **అందరి సహకారంతో మూడేళ్లలో ఎన్నో విజయాలు సాధించామని వెల్లడి**
- **పదవీ విరమణ కార్యక్రమంలో భావోద్వేగానికి గురైన ప్రొపెసర్ రవీందర్**



**విశాలభారతి,హైదరాబాద్ :**

తన తల్లిదండ్రులు జన్మనిచ్చి, 20 ఏళ్లు పెంచితే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం 40 ఏళ్ల పాటు పోషించి, పెద్దవాడిని చేసిందని ఓయూ వీసీ దండెబోయిన రవీందర్ యాదవ్ అన్నారు. విద్యార్థిగా ఓయూలో అడుగుపెట్టిన తాను.. వీసీ హోదాలో రిటైర్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ప్రస్థానంలో ఎన్నో కీలక మైలురాళ్లు, అనుభవాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఓయూలో ముఖ్యమైన పదవులు పోషించడం సంతోషంగా ఉందని ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు. పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన... క్యాంపస్లోకి విద్యార్థిగా అడుగు పెట్టి, అధ్యాపకుడిగా, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్గా, ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా... ఉపకులపతిగా మూడేళ్ల పదవీ కాలంలో ఓయూ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల్ని వివరించారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ... 21 పాయింట్స్ ఎజెండాతో వచ్చే 30 ఏళ్లకు సరిపడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్టు తెలిపారు. హాస్టళ్లు నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన, సెంటినరీ పైలాన్ నిర్మాణం, ఆర్ట్స్ కాలేజీ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు.

### ఓయూ ఫౌండేషన్ చారిత్రక ఘట్టం

ప్రపంచ నలుమూలల ఉన్న ఓయూ పూర్వ విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేస్తూ... యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు చేసినట్టు ప్రొఫెసర్ రవీందర్ చెప్పారు. ఇందుకోసం నిర్వహించిన గ్లోబల్ ఆలమ్నీ సమ్మిట్ విజయవంతమైందని, తత్ఫలితంగా ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు అయిందని వివరించారు. ఓయూ కార్పస్ ఫండ్ను రూ.1000 కోట్లకు పెంచినట్టు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్లోనూ ఉస్మానియా విశ్వవిద్యాలయ విజయ పరంపరను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని, యూనివర్సిటీ ఖ్యాతిని దశదిశలా చాటాలని ఆకాంక్షించారు. వీసీగా మూడేళ్ల పదవీ కాలంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఓయూతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

### ప్రొఫెసర్ డీసీ రెడ్డి తర్వాత ప్రొఫెసర్ రవీందర్ ఘనత

కార్యక్రమంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది, సంఘాల ప్రతినిధులు ప్రొఫెసర్ రవీందర్ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. అంతకుముందు మాట్లాడిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుప్పాల లక్ష్మీనారాయణ, ఓఎస్డీ బానోత్ రెడ్యా నాయక్, ప్రిన్సిపాల్లు, డీన్లు, డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది... ప్రొఫెసర్ రవీందర్ పనితీరును కొనియాడారు. ప్రొఫెసర్ డీసీ రెడ్డి తర్వాత ఓయూలో సమర్థవంతమైన పరిపాలన అందించిన ఘనత.. ప్రొఫెసర్ రవీందర్కు దక్కుతుందని ప్రశంసించారు.

# రీయింబర్స్ మెంట్ ఎందుకివ్వరు?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రాక చాలామంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటి వరకు రూ.7500 కోట్ల బకాయిలు ఉన్నాయని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహానికి గురికావద్దని, విద్య, వైద్యం చాలా ముఖ్యమైనవి ఆయన చెప్పారు. రూ.7500 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం వద్దకు వెళ్తే కేసీఆర్ ను అడగాలని చెప్పడం దేనికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు రూ.4వేల కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారని, మరి విద్యార్థులకు సంబంధించిన బకాయిలు ఎందుకు మంజూరు చేయరని బూర ప్రశ్నించారు. రేవంత్ చిన్న వయసులో సీఎం అయ్యారని, ఇంకా చాలా రాజకీయ భవిష్యత్ ఉందని, ఎవరేం చేసుకుంటారనే ధోరణిలో ఉంటే చాలా తప్పు అని ఆయన పేర్కొన్నారు. ఇలా నమ్మక



ద్రోహం చేస్తే ప్రజలు ఏమాత్రం సహించబోరన్నారు. ఇలాంటి తప్పిదాలు చేసి చాలామంది కాలగర్భంలో కలిసిపోయారన్నారు. ఇదిలా ఉండగా ఆరోగ్యశ్రీ బిల్లులు రూ.1400 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని ఆయన వివరించారు. పెండింగ్ బకాయిల వల్ల ఆరోగ్యశ్రీ పథకం కింద ట్రీట్మెంట్ దొరకడం లేదన్నారు. రూ.పది లక్షల ఆరోగ్యశ్రీ ఎక్కడ అమలవుతోందో చూపించాలని డిమాండ్ చేశారు. అదే ఎయిమ్స్ లో రూ.10కే రూ.10 లక్షల సర్జరీ చేస్తున్నారన్నారు. జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ ఇంట్లో ఫ్రేమ్ కట్టించుకోవడానికి మాత్రమే పనికొస్తుందని ఎద్దేవాచేశారు. పబ్లిసిటీ కోసం మాత్రమే కార్డ్స్ ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా ఉద్యోగస్తుల 4 విడుతల డీఏ పెండింగ్ లో ఉందని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. రేవంత్ ఉద్యోగ సంఘాలతో ఎప్పుడైనా మాట్లాడారా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు పీఆర్సీ ఊసే లేదన్నారు. వెంటనే బాకీ ఉన్న డీఏలు, పీఆర్సీని ప్రకటించాలని బూర డిమాండ్ చేశారు. గతేడాది కేసీఆర్ దశాబ్ది వేడుకలు జరిపారని, మళ్ళీ చెల్లికి పెళ్లి మాదిరిగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. డెయిలీ లేబర్ లా తెలంగాణలో డెయిలీ ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. అసలు కేబినెట్ మీటింగ్ తో ప్రజలకు వచ్చిన లాభం ఏంటని బూర నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు. ఎల్వోసీ, సీఎంఆర్ఎఫ్ కోసం పైరవీలు మొదలయ్యాయని పేర్కొన్నారు. దీనికి ఆన్ లైన్ విధానాన్ని తీసుకురావాలని నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. వడ్లకు బోనస్ ఇవ్వకుంటే బాక్సులు బద్దలవుతాయని బూర హెచ్చరించారు.



# దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ

**సైదాపూర్, విశాల భారతి** మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ లో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకను కాంగ్రెస్ కమిటీ ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు దొంత సుధాకర్,జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకుడని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందని అలాగే దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టింది రాజీవ్‌గాంధీ నని,ఈ దేశంలో పేద ప్రజలు ఉండొద్దనే ఉద్దేశంతో పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీ దేనని అన్నారు. రాజీవ్‌గాంధీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు పొట్టన పెట్టుకోవడం జరిగిందని,ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, వెన్నంపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, పంతంగి రవీందర్,వీరాగోని సదానందం చిలువేరి రాము,దాసరి సందీప్ కుమార్, కూతురు విధ్వాన్ రెడ్డి,చల్లూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దొడ్డు, సన్నారకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

- ఎరువులు, పురుగుల మందులు ఉచితంగా ఇవ్వాలి
- బాబన్న డిమాండ్



**సిరికొండ విశాల భారతి** రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు రకం, సన్నారకం వరి ధాన్యానికి కూడా క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా నాణ్యమైన ఎరువులు విత్తనాలు ఉచితంగా పంపిణి చేయాలని, ఖరీఫ్ సీజన్లో ఏక కాలంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతులందరికీ బ్యాంకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు మినీ ట్రాక్టర్స్ 50% సబ్సిడీపై, దళిత గిరిజన సన్న కారు రైతులకు ఉచితంగా ఇచ్చుట అదే విధంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి బాబన్న డిమాండ్ చేశారు. సిరికొండ మండల తహసిల్దార్ కు మంగళవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్లో రైతులు వ్యవసాయ పనులు చేస్తూ భూములను విత్తనం వేయడానికి కావాల్సిన జనుము, జీలుగు, ప్రభుత్వం పంపిణీ కి సిద్ధం చేసింది కానీ వీటితో పాటు అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుల మందులు 50% సబ్సిడీతో, వ్యవసాయ ఉత్పత్తి సాధనలు, మినీ ట్రాక్టర్ సబ్సిడీతో ఇవ్వాలని, దళిత ,గిరిజన, చిన్న సన్నకారు కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్ చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికెఎస్) సిరికొండ మండల కార్యదర్శి అధ్యక్షులు ఎం నారాయణ గౌడ్, జిల్లా నాయకుడు మల్కి లింబాద్రి ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు ఎం సాయరెడ్డి, ఎస్ కిషోర్,బజన్న సాయిలు,బజన్న గారి నవీన్ రెడ్డి గ్యామా గంగారాం,తదితరులు పాల్గొన్నారు..

# అనసూర్యమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

చిట్యాల, విశాలభారతి: మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పార్టీ మాధవరెడ్డి తల్లి పాటి అనసూర్యమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, ఎద్దుల పూరి కృష్ణ ఏర్పుల పరమేష్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పదవ తరగతి పునాది

- ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్

**బాల్కొండ,విశాలభారతి:** విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పదవ తరగతి నుండి పునాది పడుతుందని పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎన్ఎస్యుఐ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో భీమ్‌గల్ పట్టణంలోని బోయగల్లీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10/10 సాధించిన కొఠారి అపూర్వ తోపాటు మిగిలిన విద్యార్థులకు ఎంఈఓ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు లింబాద్రి, రాములు,వినోద్ సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ ఉన్నత విద్యకు మార్గం పదో తరగతి, ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. అలాగే విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసి వారికి విద్యాను నేర్పి వారి ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టిన పాఠశాల ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి మొండి దినేష్,భీమ్‌గల్ మండల ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు గౌరు ప్రశాంత్,ఎన్ఎస్యుఐ నాయకులు సుధీర్,తదితరులు పాల్గొన్నారు.




# ఇష్టానుసారంగా మద్యం దందా

**భద్రాచలం, విశాలభారతి:** లైసెన్స్ దారులు మద్యం అమ్మరు పార్లమెంట్ శాసనం ద్వారా ఏర్పడ్డ 24 డిసెంబర్ 1996 పీసా చట్టం గిరిజనుల పాలిట వరంగా చెప్పుకోవచ్చు కానీ నేడు ఏ చట్టం వచ్చిన అడ్డెవరు మాకు ఆపేదెవరు మమ్ములను అంటూ రొమ్ములు ఇరుచుకుంటూ కోట్లకు పరిగెత్తుతున్నారు లైసెన్సేతరులు గిరిజనుల లైసెన్సు అగ్రవర్ణ వ్యాపారస్తులకు మంచి వ్యాపార సముదాయంగా మారింది. చట్టాలు వారి పక్షాన లేకపోయినా డబ్బుతో దేనినైనా కొనగలమని ధీమా వారిలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దేనికైనా ఒక రేటు ఉంటది గా అనే ఆలోచన వారికి అదే సూత్రం వారి మద్యం వ్యాపారానికి బాగానే ఉపయోగపడింది టెండర్లు గిరిజన పేరున వేయించి ఆ లైసెన్స్ కు రేటును కేటాయించి అగ్రవర్ణ వ్యాపారస్తులు మన్యంలో మద్యం ఏరులై పారిస్తున్నారు. అడిగేది ఎవరు ఎక్సైజ్ శాఖకు అందాల్సిన ముడుపులు అందాయని అందుకే ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టలేదనే వాదన బలంగానే వినిపిస్తుంది. ఈ సిండికేట్ వ్యవహారం పైన ఎన్ని కథనాలు రాసిన ఎంతమంది కంప్లీట్ చేసిన చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలు చట్టాలు కనుమరుగయ్యే పరిస్థితి నేడు దాపురించటం చాలా బాధాకరం. అధికారులు అవినీతికి కొమ్ము కాస్తే అడిగేది ఎవరు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇదేచ్చిగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాపులను నిరోధించాలి.



# బలహీన వర్గాల ఆశాజ్యోతి నారాయణరెడ్డి

**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో సిపిఎం సీనియర్ డివిజన్ నాయకులు కామ్రేడ్ దిద్దుకుంట్ల నారాయణ రెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మరియు మండల నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ చింతకుంట్ల నారాయణరెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. సిపిఎం పార్టీ హుజూర్నగర్ డివిజన్ కమిటీ సభ్యునిగా డివిజన్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా ఉమ్మిడి నేరేడుచర్ల మండలంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆయన అన్నారు. ప్రధానంగా జానపాడు ప్రాంతంలో భూపోరాటాలు నిర్వహించి పంచరాయి పోరంబోకు భూములను ప్రభుత్వం ద్వారా పేదలకు పంచడం జరిగిందని ఆయన అన్నారు అంతేకాదు ప్రాంతంలో శత్రుమూకల దౌర్జన్యాలను దాడులను అమరజీవి గుండ్ర జోజి రెడ్డి తో ఎదుర్కొని పార్టీని నిలబెట్టడంలో కృషి మరువలేనిదని ఆయన అన్నారు.

# ఈత మిగిల్చిన విషాదం

- దిగ్భ్రాంతిలో కుటుంబ సభ్యులు
- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు




**బయ్యారం, విశాలభారతి:** మండల కేంద్రంలోని దామర చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్లిన బాలుడు నీట మునిగి చనిపోయాడని వార్త మండల ప్రజలను ఒక్కసారిగా దిగ్భ్రాంతి గురి చేసింది. వివరాల్లోకెళ్తే జినక గౌతమ్ సన్నాఫ్ జినక లక్ష్మీనారాయణ తన తోటి తమ్ముడితో కలిసి అదే గ్రామ పరిధిలో ఉన్న తామర చెరువులో ఈత నేర్చుకోవాలనే ఆసక్తితో ఈతకి వెళ్ళాడు. ఈత నేర్చుకునే క్రమంలో కొంత నీటి ప్రవాహానికి లోతైన ప్రాంతానికి వెళ్లి నీటిలో చిక్కుకుపోయాడు. ఈ విషయాన్ని గమనించిన తమ్ముడు పెద్దగా అరుపులు కేకలతో గ్రామానికి పరుగు పరుగున వచ్చి అక్కడ జరిగిన విషయాన్ని కాలనీ వాసులకు తెలియజేశాడు. విషయం తెలుసుకున్న కాలనీ వాసులు హుటా హుటిన చెరువు ప్రాంతానికి వెళ్లి బాలుడు నీటి మునిగిన ప్రదేశాన్ని జల్లెడ పట్టి బాలుని వెలికి తీసి ఏరియా ప్రభుత్వ దవాఖానకి తరలించారు. అప్పటికే బాలుడు చనిపోయాడని బయ్యారం ప్రభుత్వ దవాఖాన వైద్యులు నిర్ధారించారు. అనంతరం కుటుంబ మృతదేహాన్ని వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు.ఈ విషాద వార్త విన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అక్కడికక్కడే, కుప్పకూలిపోయి కన్నీరు మున్నేరుగా, విలపించారు.



# రామచంద్రుకు మంత్రి పదవి ఇవ్వాలి

- యువ నాయకుడు విజయ్ నాయక్

**మరిపెడ, విశాలభారతి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మేజారిటీతో గెలిచిన యువ నాయకుడు, విద్యావంతుడు, అనర్గల మైన వాగ్దానము కలిగిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ కి ఎస్టి సామాజిక వర్గం నుండి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానానికి కోరుచున్నాము. మరిపెడ మండల కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్ తెలంగాణ రాష్ట్రంలో లంబాడా గిరిజన సమాజంలో 12 శాతం లంబాడ సింగిల్ లార్జెస్ట్ కమిటీ అయిన లంబాడి సామాజిక వర్గానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో లంబాడ సామాజిక వర్గానికి ఒక గిరిజన మంత్రిగా ప్రకటించాలి. అది కూడా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్ కేటాయించాలి. ఎందుకంటే మహబూబాబాద్ జిల్లాలో గిరిజనలు అత్యధికంగా ఉన్నారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఎన్నో కష్టాలు అనుభవించి ప్రజలకు అండదండంగా ఉంటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమ దేహంగా భావించిన డాక్టర్ రామచంద్రనాయక్ కి ప్రజలు అత్యధిక మెజారిటీతో ప్రజల యొక్క ఆశీస్సులతో సుమారు 53131 మెజారిటీతో గెలవడం జరిగింది. అదేవిధంగా ప్రజా పాలనలోని 6 గ్యారెంటీ నుండి నాలుగు గ్యారంటీలు ప్రభుత్వం అమలు చేయడం జరిగింది. దానికి తెలంగాణ గిరిజన ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నాము. కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్,నరేష్, జితేందర్ నాయక్, రమేష్, సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# దోపిడీ వ్యవస్థపై జెన్ను అలుపెరగని పోరాటం చేశారు

- ఆవునూరి మధు సిపిఐ(ఎం,ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**సూర్యాపేట, విశాలభారతి:** భూస్వామ్య, పెత్తందారుల, పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొంటూ పీడిత, తాడిత ప్రజల పక్షాన, ఈ దోపిడీ వ్యవస్థ రద్దు కోసం తన జీవిత ప్రయాణాన్ని కామ్రేడ్ జెన్ను కొనసాగించాడని సిపిఐ(ఎం,ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధన్న అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రతిఘటన పోరాట యోధులు కామ్రేడ్ జలగం జనార్ధన్(జెన్ను సార్) 3 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేటలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ ఆవిష్కరించారు. జెన్ను చిత్రపటానికి ఆయన జీవిత సహచరిని కామ్రేడ్ కళాక్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సభలో ఆయన స్మృతిలో రికార్డింగ్ చేయించిన పాటలను అరుణోదయ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మదన్న పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ జన్ను పేద కుటుంబం నుండి ఏదిగొచ్చిన ఆణిముత్యం, వ్యక్తిగత కుటుంబాన్ని వదిలి ప్రజలు, ప్రజా ఉద్యమాలు, ఈ వ్యవస్థ మార్పు కోసం తన ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించాడని అన్నారు. ఉద్యమ రక్షణ కోసం, ప్రజల సమస్యల పరిష్కారంపై 14 సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితాన్ని గడిపారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కామల్ల నవీన్, ఉదయగిరి, వి. నరసింహారావు, దేశోజు మధు, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్గొండ నాగయ్య, డి రవి,పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసమ్మ, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

# కార్గిల్ రాంబాబుకు టీటీపీ ఆహ్వానం

- సేవా కార్యక్రమాలను మెచ్చిన అమెరికన్ అసోసియేషన్
- ఈ నెల 24న వాషింగ్ టన్ లో టీటీప మహాసభలు
- హాజరుకానున్న గాదె రాంబాబు



**మరిపెడ, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్గిల్ సెంటర్ వ్యవస్థపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తరపున మహాసభలకు హాజరవ్వాల్సిందిగా గౌరవ ఆహ్వానం పంపించింది. వాషింగ్ టన్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ సెంటర్లో అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఆధ్వర్యంలో మే 24 నుంచి 26 వరకు అగ్రరాజ్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు ఆయన హాజరు కానున్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో, నివసిస్తున్న తెలుగు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమెరిక, పలు దేశాల్లో ఈ సంస్థ సమాజ సేవ, అమెరికాలో తెలుగు వారి పరిరక్షణ సంస్కృతి సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన గాదె రాంబాబు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాషింగ్ టన్ లో ఈ నెల 24 నుంచి 26 వతేదీ వరకు జరిగే ఈ మహాసభలకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించింది. అమెరికన్ దేశాల్లో అతిపెద్ద సంస్థ అయిన టీటీఏ ద్వైవార్షిక సమావేశానికి పలు దేశాల నుంచి ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, కళాకారులు, హాజరుకానున్న ఈ సభ నుంచి ఆహ్వానం అందటం సంతోషంగా ఉందని, తాను చేసిన సేవలను గుర్తించి ప్రపంచంలోనే పేరు గాంచిన సంస్థ గౌరవంగా పిలువటం తనకు గర్వించదగ్గ విషయమని గాదె రాంబాబు అన్నారు. ఈ అకాడెమియా ఉత్తర అమెరికా, భారతదేశం అంతటా చాలా మంది తెలుగు ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు సంస్థ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు



# లారీ డ్రైవర్ కు ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేష్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటున్నాడు. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు రాకేష్ ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ. 10వేలని బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య,రూపని దుర్గయ్య, వంగూరి మల్లేష్, పాకాల నాగరాజు, పొలిమేర గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బోగస్ సర్టిఫికెట్లు దొడ్డి దారిన బయటకు వస్తున్నాయి

**భద్రాచలం, విశాలభారతి**: ఐటిడిఏ ఆవరణలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం మొదలుకొని వాజేడు వరకు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు దొడ్డి దారిన బయటకు వస్తున్నాయని రెవెన్యూ కార్యాలయాలలో ఉన్న అధికారులు ఆయా దరఖాస్తుదారుడి ఎస్టి కేటగిరి ఇంటి పేరు వంశవృక్షం పూర్తిస్థాయి విచారణ జరపకుండా చేతివాటం ప్రదర్శిస్తూ విచ్చలవిడిగా ఎస్టి బోగస్ సర్టిఫికెట్లు బయటకు పోతున్నాయని ఆరోపించారు. అసలైన కోయ సామాజిక వర్గానికి చెందినవారు వివిధ డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు చేయడం చాలావరకు తక్కువ కానీ ఎస్టి బోగస్ సర్టిఫికెట్లతో మాత్రం గిరిజనేతరులు దర్జాగా ఉద్యోగాలు అనుభవిస్తూ విలాసంగా జీవిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలసలు వచ్చిన వివిధ గిరిజనేతర సామాజిక వర్గాల కులాలు ఆదివాసి మహిళలను లోపర్చుకొని రెండో భార్యగా ఉంచుకొని ఆదివాసుల భూముల సైతమును ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి బినామీ పేర్లతో ఆస్తులను కూడగట్టుకుని అనుభవిస్తున్నారని అలాగే గడిచిన రెండు దశాబ్దాలుగా ఎస్టీ బోగస్ వాళ్లే సర్పంచులు ఎంపీపీలుగా కొనసాగుతున్నారని ఐదు సంవత్సరాలు పదవిలో ఉండి అక్రమస్తులు కూడ గడుతున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 1950 సంవత్సరం రాష్ట్రపతి గెజిట్ ప్రకారంగానే ఏజెన్సీలో రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బహిరంగంగా మద్యం, సిగరెట్ తాగితే చర్యలు తప్పవు

- ఇలాంటివి చూసి పిల్లలు కూడా నేర్చుకునే అవకాశం ఉంది
- ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలి



**సూర్యాపేట, విశాలభారతి:** బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచామని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటివి చూసి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నదని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దు అని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని గుర్తు చేశారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- కాంగ్రెస్ తోనే యువతకు ఉద్యోగాలు
- గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్



**కురవి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మండల పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహరించాలని కురవి మండలం బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు, నిత్యం ప్రజల సమస్యలపై, పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వాలు జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిమించటం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్, వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులు గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైనికులుగా పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కోరారు.

## ఆకాశాన్ని తాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు

- అమలకు నోచుకోని 1/ 70 చట్టం




**భద్రాచలం, విశాలభారతి:** ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా ఇక్కడ గిరిజనులకు ప్రత్యేకమైన చట్టాలు రాజ్యాంగంలో పొందుపరిచారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు భిన్నంగా ఉండటం వలన వారి మనుగడకు ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాగా పరిగణించి వారికి కొన్ని ప్రత్యేకమైన చట్టాలు రూపొందించబడ్డాయి. భద్రాచలం కూడా ఫిఫ్త్ షెడ్యూలు భూ భాగమే ఈ భూ భాగమంతా ఆదివాసీలకే చెందేటట్లు 1/ 70 చట్టం రూపొందించబడింది దాని ప్రకారం బహుళ అంతస్తులు నిర్మాణాలు గిరిజ నేతరులు కట్టకూడదు కానీ దానికి విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘించి యదేచ్ఛగా చట్టం లేనట్లుగా బహుళ అంతస్తులు నిర్మాణాలు ఆకాశాన్ని తాకే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఆదివాసీ నేతలు ఎన్ని పోరాటాలు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది ఈ ప్రాంతంలో భూమిపైన సర్వ అధికారాలు కలిగి ఉన్న ఆదివాసీలు జానెడు జాగ కోసం ప్రభుత్వ భూములో గుడిసెలు వేసుకుంటే ఆ భూమి నుండి నిర్ధాక్షణంగా ఆదివాసులను లాఠీలను జులిపించి మరి తరిమేస్తున్నారు. ఆదివాసీల భూభాగంలో ఆదివాసులకే భూమి లేకపోవటం ఆశ్చర్యకరం. ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించి నకిలీ డాక్యుమెంట్స్ రూపొందించి ఆదివాసీలను బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆకాశాన్ని తాకేలా బహులంతస్తుల నిర్మాణాలను కడుతూ ఉంటే అధికారులు ఎందుకు నోరు మెతపట్టలేదని ఆదివాసీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూలోల్లు తింటానికి కష్టమయ్యే ఈ రోజుల్లో కోట్ల రూపాయలు బహుళ అంతస్తులు కట్టేవాళ్లకు ఎలా వస్తున్నాయని అనేవాళ్ళు ఉన్నారు. బహుళ అంతస్తులు నిర్మాణం కట్టేందుకు పర్మిషన్ కావాలి పర్మిషన్ ఇచ్చేందుకు 1/70భూ చట్టం ప్రకారం పర్మిషన్ ఇవ్వకూడదు అయినా సరే బహుళ అంతస్తులు ఎలా నిర్మాణం చేపడుతున్నారని ప్రశ్న ఆదివాసీల్లో కనిపిస్తుంది.

## ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు ను వినియోగించుకొనుటుకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా అధికారులు, సిబ్బంది కి ఇచ్చే శిక్షణ కు వచ్చే ఉద్యోగులు, సిబ్బంది ఏదేని ఒక గుర్తింపు కార్డు చూపి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం తేదీ. 2252024 నుండి 2452024 వరకు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.



## ఉపాధి పని గ్రాఫ్ దారుణంగా పడిపోతుంది

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు, విశాలభారతి :** మోడీ ప్రభుత్వంలో ఉపాధి పని గ్రాఫ్ దారుణంగా పడిపోతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలో చెరువు సింగారం ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధి పని ప్రదేశాన్ని ఆయన మంగళవారం సందర్శించి కూలీలతో మాట్లాడారు ఉపాధి పని నెలలు తరబడి చేసినా ఇంతవరకు బ్యాంకులో డబ్బులు జమ కాలేదని, అదే విధంగా రోజుకి వంద రూపాయలు కంటే ఎక్కువ రావటం లేదని, ఆటో చార్జికి ఫోను 60 రూపాయలు మాత్రమే గిట్టుబాటు అవుతుందని,ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయలు ఇవ్వాలని, అదే రకంగా పెరుగుతున్న నిత్యవసర సరుకులకు తగ్గట్టుగా రోజువారి వేతనం 600 ఇవ్వాలని, రెండు వందల రోజులు పని కల్పించాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉపాధి కార్మికులకు 12000 ఇస్తామని అన్నారు, కౌలు రైతులకు 12000 ఇస్తామని చెప్పారు. మహిళలకు 2500 ఇస్తామని, కరెంటు 200 యూనిట్లు ఫ్రీ అని చెప్పారు అది పూర్తిగా అమలు కాలేదు. గ్యాస్ 500 అమలు కాలేదు, నూటికి 60 శాతం మందికి ఇంకా బిల్లు రావటం లేదని వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉసిల్ల నరేష్, వీరమ్మ, మద్దెల కృష్ణ, కందుల యశోద, తుమ్మల ప్రేమ లలిత, పాయం రాజు, తుమ్మల పవన్ తదితరులు పాల్గొన్నారు.






## ఓం శ్రీ ట్రావెల్స్ బస్సు నిర్వాహకుల నిర్వాకం

- ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా, దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్
- గోవా వెళ్లాల్సిన ప్రయాణికులు రాత్రంతా పోలీస్ స్టేషన్ ముందు పడిగాపులు
- ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్

**పటాన్ చెరు (రామచంద్రాపురం),విశాల భారతి:** గోవా వెళ్లాల్సిన ప్రయాణిలకు ఓం శ్రీ ట్రావెల్స్ బస్సు నిర్వాహకులు చుక్కలు చూపించారు. గోవాకు వెళ్లాల్సిన ప్రయాణికులకు పోలీస్ స్టేషన్ ముందు రాత్రంతా కూర్చొబెట్టారు. ఒకే దగ్గరకు రావాలని ట్రావెల్స్ నిర్వాహకులు ప్రయాణికులందరిని పరుగులు పెట్టించాడు. ఎల్.బి నగర్ నుంచి పికప్ చేసుకోవాల్సి ఉండగా అందరిని మియాపూర్ రావాలని కోరారు. బస్సులో సౌకర్యాలు బాగా లేవని అడిగినందుకు బస్సు డ్రైవర్ ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించాడు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్ వద్ద రోడ్డుపై బస్సు ఆపేసిన డ్రైవర్ అక్కడి నుంచి ప్రయాణికులకు వదిలి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే ప్రయాణికులు 100కు డయల్ చేయడంతో నిమిషాల్లో స్పందించిన పోలీసులు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ కు బస్సును తరలించారు. దీంతో షాక్ తిన్న బస్సు డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్ద బస్సును విడిచి పెట్టి పరారయ్యాడు. రాత్రంతా పిల్లాపాపలతో ప్రయాణికులు రోడ్డుపైనే గడిపారు. ఇండియన్ కోస్ట్ గార్డు అసిస్టెంట్ కమాండెంట్ ఇంటర్వ్యూ మిస్ అయ్యిందంటూ చరణ్ వర్మ అనే ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఓం శ్రీ ట్రావెల్స్ బస్సు యజమాని సునిల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బస్సు ఓనర్ సునీల్ కు కాల్ చేసిన స్పందించడం లేదన్నారు. దీంతో ఉరుకులు పరుగులతో మియాపూర్ కు వచ్చామని ప్రయాణికులు తెలిపారు. బస్సు లోపలికి వెళ్లి చూడగా లోపల స్విచ్ బోర్డు హ్యాంగింగ్ లో ఉన్నదని, ఏసీ పనిచేయట్లేదని, లైట్లు లేవన్నారు. ఈ విషయమైన డ్రైవర్ కు ప్రశ్నించగా అవి అట్లే ఉంటది, నన్ను అడిగి బుక్ చేశారా అంటూ డ్రైవర్ ర్యాష్ గా సమాధానం చెప్పాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి నుంచి ట్రావెల్ బస్సు ఓనర్ సునీల్ నిర్లక్ష్యం వల్లే గోవా వెళ్లాల్సిన మేమందరం ఇలా పోలీస్టేషన్ ముందు ఉండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓనర్ సునీల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు సునీల్ కు అదుపులో తీసుకునేందుకు చర్యలు చేప్టటారు.



## దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ అంబెడ్కర్ సెంటర్ లో ఆ పార్టీ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని, ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, అశోక్ ముఖర్జీ, కొలుగురి రాజు, ఆదరి రవీందర్, ఉస కోయిల, ప్రకాష్, శిక బాబు పోగుల శ్రీకాంత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచం మెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ

- రాజీవ్ గాంధీ జీవితం భావితరాలకు ఆదర్శం
- తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి

**పినపాక, విశాలభారతి :** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జీవితం, భావితరాలకు ఆదర్శమని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం పిలుపునిచ్చారు. మంగళవారం రామనాథం ఆధ్వర్యంలో బయ్యారం గ్రామంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మే 27న జరిగే ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నిరుద్యోగ ఉద్యోగ పట్టభద్ర ఓటర్లను కోరారు. ప్రజా గొంతుకై నిత్యం ప్రజల సమస్యల తరపున తన గళం వినిపించే తీన్మార్ మల్లన్నను ఆదరించాలని, ఓటు గలిగిన ప్రతి ఒక్క పట్టభద్రులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్య ఓటును మల్లన్నకే వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావ్, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్, కొరస ఆనంద్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పొనగంటి మల్లయ్య, గంగిరెడ్డి సంజీవ్ రెడ్డి, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణనీయంగా మత్స్యరంగం అభివృద్ధి

- రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ బి. గోపి

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్రంలో మత్స్య రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మత్స్య శాఖ కమిషనర్ బి. గోపి తెలిపారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట శివారు మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ కు రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ గోపి రాగా ఆయనను జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు . మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగించాలని మత్స్యకారులకు వాహనాలు అందించాలని, గత ప్రభుత్వంలో అమలు చేసిన మత్స్య శాఖ అభివృద్ధి పథకాలు కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ గోపి మాట్లాడుతూ.. చేపల చెరువులపై దళారుల పెత్తనాన్ని నిర్మూలించి మత్స్యకారులకే పూర్తి హకులు కల్పించామని, భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలు, దేశాలకు చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా మత్స్యకారులను కూడా ప్రోత్సహించడానికి వివిధ రకాల చేపల వంటకాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా మత్స్య సొసైటీల్లో 45 వేల మందికి పైగా సభ్యత్వం అందజేసినట్టు తెలిపారు. రూ.1,000 కోట్లతో మత్స్యకారులకు వలలు, రూ.10 లక్షల విలువైన 150 వాహనాలను 60 శాతం సబ్సిడీపై అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం తదితరులు పాల్గొన్నారు.

## టిఎంజెయు వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయండి

- తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్

**కురవి, విశాలభారతి:** నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానం సమీపంలో జరుగు తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్ కోరారు. మంగళవారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జూన్ 6న జరుగు వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన మాల జర్నలిస్ట్ లు, ప్రొఫెసర్స్ ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా లోని మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చందా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహదేవ్ బేతమల్ల, జిల్లా సహాయ కార్యదర్శి లు కొప్పుల శ్రీనివాస్, గండమాల రోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర వైన్స్ యజమాని ఇష్టారాజ్యం

- బెల్ట్ షాపులతో కుమ్మక్కు
- బ్లాక్ లో బీర్లు అధిక ధరలకు విక్రయిస్తున్న వైనం




**కురవి విశాలభారతి:** మండల కేంద్రంలో మద్యం 'దందా' జోరుగా సాగుతోంది. మండలంలో వ్యాపారులందరూ సిండికేట్ గా మారుతున్నారు. ఎవరికివారు మద్యం షాపులను ఏర్పాటు చేసుకొని ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సి ఉండగా నిబంధనలకు తూట్లు పొడిచి, అక్రమ సంపాదనే ధ్యేయంగా మద్యం వ్యాపారులు నూతన ఒరవడికి తెర లేపారు. మండలాల్లోని షాపు యజమానులందరూ మండల పరిధి వరకు కుమ్మక్కై తమ 'దందా' ను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. అందుకు కురవి వీరభద్ర వైన్స్ నిదర్శనం. వేసవిలో మద్యం ప్రియులు ఎక్కువగా బీర్లు వైపు మొగ్గు చూపడంతో ఇదే అదునుగా షాపు యజమాని అధిక సంపాదనకు కక్కుర్తి పడి బెల్ట్ షాపులతో కుమ్మక్కై షాపులో ఉన్న బీర్లను ప్రత్యేకంగా బెల్ట్ షాపులకు మాత్రమే విక్రయించేలా ఏర్పాటు చేసుకొని, ఎమ్మార్పీ ధర కంటే ఒక్కో బీర్ బాటిల్ పై 40 నుండి 90 రూపాయలు అదనంగా తీసుకుంటూ తమ దందాను కొనసాగిస్తున్నారు. అదనపు ధరతో ఒక్క రోజుకు లక్షలాది రూపాయలు వెనుకేసుకుంటూ అక్రమ సంపాదన అలవాటుపడ్డారు. మండలంలో కొన్ని షాపులు ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తుండగా కేవలం వీరభద్ర షాపు యజమాని షాపు లో స్టాక్ లేకుండా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. మద్యం ప్రియులు షాపులో బీర్లు కొనుగోలు చేయడానికి వెళ్తే బీర్లు మినహా లిక్కర్లు ఉన్నాయని వర్కర్లు చెప్పడంపై షాపు యజమాని పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ షాపు యజమాని ఫోన్ నెంబర్ ఇవ్వాలని కస్టమర్లు వర్కర్లను అడుగుతే అసలు షాపు యజమాని ఎవరో వారి సెల్ నెంబర్ ఎందో తెలియదని హుకుమ్ జారీ చేస్తున్నారు. అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ 'దందా' అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా 'మామూలు'గా తీసుకుంటున్నారు. అధికారులకు' అమ్యమ్యాలు' ముడుతుండడంతో గమ్మున కళ్ళకు గంతలు కట్టుకొని చోద్యం చూస్తున్నారు. అరికట్టాల్సిన అధికారుల అండదండలు పుష్కలంగా తోడవడంతో కురవి వీరభద్ర వైన్స్ ద్వారా మద్యం వ్యాపారుల 'దందా' యథేచ్ఛగా కొనసాగుతోంది. అడ్డు అదుపు లేకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా మద్యం వ్యాపారుల హవాను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇదేమిటని అడిగే వారు లేక శాఖ నిబంధనలు తుంగలో తొక్కి నిర్వాహకుడు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు.



## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, విశాలభారతి:** ప్రధాని మంత్రిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్థంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భర్త రాజా రామ్ మోహన్ రెడ్డితో కలిసి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ఆయన తనయుడు రాహుల్ గాంధీ పయనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ, విశాలభారతి:** ఉల్లెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరితో కలిసి బొడ్డు వెంకన్న , ఈ మధ్య కాలంలో గుండె మహేష్ హఠాత్తు మరణానికి సంతాపం తెలుపుతూ మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు వారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం మరియు అర క్వింట రైస్ ఇచ్చి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. వారితో పాటు పార్టీ నాయకులు బెత్తమల్ల శ్రీను , ఉల్లోజు జానయ్య, గోరంట్ల విష్ణు, బొడ్డుపల్లి నాగరాజు, మాచర్ల బిక్షపతి, నవిలా సావిత్ర, చింతోజు ధనమ్మ, బంటు కర్ణాకర్, బొడ్డు ఉపేందర్, బొడ్డు వీరన్న, గోరంట్ల రామయ్య, మన్నెం నరేష్,బంటు కృష్ణ,ఉల్లెందుల ప్రభాకర్, కోల వీరన్న,బొడ్డు గురు బాబు, మన్నెం మల్లేష్, చలమల్ల మహేష్ రెడ్డి, మద్దోజు మురళి, బొడ్డు సురేష్, మరియు యూత్ నాయకులు కాలని వాసులు గ్రామ పెద్దలు ఉన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily




## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దు

- **చివరి గింజ వరకు ప్రభుత్వమే కొంటుంది**
- **రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి**

**పాలకుర్తి, విశాలభారతి:** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైస్ మిల్లర్లు రైతులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్న, పాలకుర్తి తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్**

**శేరిలింగంపల్లి,శేరిలింగంపల్లి:** భారత దేశ ఆర్థిక వ్యవస్థను,సాంకేతికతను బలోపేతం చేసి దేశం దశ దిశను మార్చిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో మంగళవారం కొండాపూర్ లోని ప్రభుత్వ దవాఖానలో రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతిని పురస్కరించుకుని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు నేడు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రాణించేలా చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్, సీనియర్ నాయకులు మహిపాల్ యాదవ్,విజయ్ భాస్కర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి, కాట నరసింహ గౌడ్, గాఫుర్, యువజన నాయకులు శ్రీహరి గౌడ్, ముషరాఫ్,మందుల సైదులు,ఆశీల శివ, నర్సింగ్, నితిన్, దిలీప్, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

**మోతె, విశాలభారతి :**మనస్థాపానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మోతె మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన కంచెం కోమరయ్య తండ్రి లాలయ్య వయస్సు 38 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి చేపల వేట , అనునతనికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం. ఆ విషయంలో కుటుంబ సమస్యల వలన అతనికి అతని భార్య కు మధ్య మనస్పర్ధలు వచ్చి గత వారం రోజుల క్రింద అతని భార్య అయిన కంచెం రమతో గొడవ పడగా ఆమె తన ముగ్గురు పిల్లలను తీసుకొని తన పుట్టింటికి తీసుకొని వెళ్ళారు. అట్టి విషయంలో కంచెం కోమరయ్య మనస్థాపం చెంది ఆదివారం నాడు రాత్రి సమయంలో తాను ఊర్లుగొండ గ్రామ శివారుకు వచ్చి అక్కడ ఉన్న తనకు తానుగా చనిపోవాలనే ఉద్దేశ్యంతో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను పట్టుకొని కరెంట్ షాక్ తో చనిపోయాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి కేసు నమోదు చేశారు.




## లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యానేరం

- **నిర్వహించిన వారిపై కఠిన చర్యలు**
- **జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**


**సూర్యాపేట, విశాలభారతి:** పుట్టబోయేది ఆడబిడ్డ మగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొనినా, ఆడపిల్ల అని తెలుసుకొని అబార్షన్లు చేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు హెచ్చరించినారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరములో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం పై సమీక్షించినారు. చట్టముపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాలో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులే కాకుండా డివిజన్ల ఆర్డీవోలు కూడా వారి పరిది లో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను విరివిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా విద్యాధికారుల సహకారంతో పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలలు వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి, కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు పాల్గొని ఈ చట్టమును అమలు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, తీసుకున్న చర్యలపై వివరించినారు. జిల్లాలో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది బాలికలు మాత్రమే ఉన్నారని, ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తుందని,, ఆడపిల్లలని కనాలని, ఎదగనివ్వాలని, చదివించాలని కోరినారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్ పర్సన్ శ్రీమతి ఇరుగు కోటేశ్వరి మాట్లాడుతూ, ఈ చట్టమును కచ్చితంగా అమలు చేయాలని, మా సంస్థ తరఫున మా ప్రతినిధులు పాల్గొని సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవోలు కోదాడ సూర్యనారాయణ ,హుజూర్నగర్ శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మసూద్ రాజు ,జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్ జిల్లా మీడియా అధికారి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డులను పంపిణీ చేయాలి

**పాలకీడు, విశాలభారతి:** రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన పాలక వీడు మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు మంజూరు నిలిపివేశారని, కొత్తగా పెళ్లి అయిన వారికి పిల్లలు కలిగినప్పటికీ కొత్త కార్డు లేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డుతో లింకు పెట్టడం వల్ల, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల దరిచేరడానికి అవకాశం లేకుండా పోయిందని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని ముఖ్యంగా రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లకొరకు ఎదురుచూస్తున్నారని ఎన్నికల సందర్భంగా ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లుఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని, అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 అందిస్తామని వాగ్దానం చేసి ఉన్నారని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీతో పాటు ఆసరా పెన్షన్లను నెలకు 4000 అందిస్తామని అలాగే వికలాంగులకు 6000 పెన్షన్ గా పెంచుతామని ఎన్నికల సందర్భంగా గ్యారెంటీ



కార్డులో పొందుపరిచారని వాటి అమలుకై ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కూలీలను గుర్తించి అందరికీ ఇందిర ఇండ్లు కేటాయించాలని, అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగ భృతి నెలకు 3000 అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఉన్న వారిని పర్మినెంట్ చేయాలని గత ప్రభుత్వపై ఎన్నో ఆశలు పెట్టుకుని పది సంవత్సరాలు ఎదురు చూసి బంగపడ్డ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వమైనా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## పొలానికి నిప్పు.. భూసారానికి ముప్పు

**భీమదేవరపల్లి విశాల భారతి** యాసంగి సీజన్ ముగిసి వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతుండటంతో ఈ నెల 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానుండటంతో రైతులు వానాకాలం సాగు పనులకు సిద్ధమవుతున్నారు. కొందరు రైతులు వరి పొలాల్లో వరి కొయ్యలను కాలుస్తున్నారు. వరి పొలాల్లో వరికొయ్యలు. కాల్చడం వల్ల భూసారం తగ్గి పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు అలా చేయ వద్దని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ఆ ప్రాంతంలో భూమి బిగువుగా మారి నీటిని పీల్చుకునే గుణాన్ని కోల్పోయే అవకాశం ఉంటుంది. కాల్చిన చోట భూమి సేంద్రీయ పదార్థాన్ని కోల్పోతుంది. కొయ్య కాలును పొలాల్లోనే ఉంచాలని జీలుగు,పిల్లి పెసర వంటివి సాగు చేయడం వల్ల భూసారం పెరిగి దిగుబడులు పెరుగుతాయని కొయ్యకాలు కాలిస్తే సూక్ష్మజీవులు చనిపోయి పంట దిగుబడి తగ్గుతుందని రైతులు గమనించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. కొయ్యకాలు కాలబెట్టద్దని రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.



## రాజీవ్ గాంధీ సంస్కరణల సృష్టికర్త

- **కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్**
- **చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి**

**పటాన్ చెరు,విశాలభారతి:**దివంగత మాజీ ప్రధాని సంస్కరణ సృష్టికర్త అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజీవ్గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన మహనీయుడు రాజీవ్ గాంధి అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నీలం మధు కోరారు.



## యువత కన్నవారి కలలు నెరవేర్చాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** విద్యార్థులు చదువుకునే వయసులో ప్రేమ పట్ల ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉన్నత చదువులు చదివి తమ కన్న వారి కలలు నెరవేర్చాలని ఆ దిశగా యువత నడుచుకో వాలని సూచించారు. మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ముల్కనూర్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం సంబంధించిన అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు అనర్థాలు తదితర సామాజిక అమశాలపై గ్రామ యువత ప్రజలకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహనా కల్పించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి.. మీకు లోన్స్ ఇస్తామని, తక్కువ ధరకే ఆన్లైన్ లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతాయని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

**తొర్రూరు, విశాలభారతి:** ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రమేష్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేరికకు తొర్రూరు మండలంలోని అమ్మాపురం, గుర్తూరు, చీకటాయపాలెం , నాంచారి మడూర్ గ్రామాల్లో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ కళాశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో అనుభవం గల అధ్యాపకులతో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం అందుతుందన్నారు. అన్ని గ్రూపుల్లో ఆంగం, తెలుగు మాధ్యమాల్లో బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమమైన విద్య అందుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గొప్పవారంతా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వారే అని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉప్పలయ్య, సువర్ణ , నరసయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, అలీ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- **ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, సంతోష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ మండలాల్లో ప్రైవేట్ కార్పొరేట్ గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి ఎంఇ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఒకటి నుండి ఏడవ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8, 9, 10 వ తరగతి గదులు నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి కుత్బుల్లాపూర్ మండలాల్లో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమీకేర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థుల నుండి లక్షల రూపాయలు దోపిడీ చేసుకుంటున్న విద్య అధికారులు మాత్రం స్పందించటం లేదన్నారు. జిల్లా, మండలాల వ్యాప్తంగా పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్మెంట్ లలో, డబల్ బెడ్ రూమ్ లలో పాఠశాలలు పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ఇవ్వని పర్మిషన్ కూడా ఇస్తున్న విద్య అధికారులు. విద్య హక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుండి పది విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని విద్యాధికారులు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కుకట్ పల్లి మండల కార్యదర్శి కార్తీక్, మండల ఉపాధ్యక్షుడు మహేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

- **ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యం**
- **చదువుకున్న మేధావులు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారు**

**చిన్నగూడూరు, విశాలభారతి:** స్థానిక మండల కేంద్రంలో దాశరధి సెంటర్ ప్రాంగణంలో మాజీ ప్రధానమంత్రి రాహుల్ గాంధీ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ రమేష్ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తదేమని చదువుకున్న మేధావులు అంతా కాంగ్రెస్ పార్టీ వైపు తీన్మార్ మల్లన్న వైపు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మండలంలో గెలిపిస్తారని దిమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని డబల్ ఇంజన్ సర్కార్తో సంక్షేమ పథకాలు అందిస్తామని రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నాడని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధగని నగేష్ గౌడ్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కేంద్రంలో సీనియర్ నాయకులు బిక్కు నాయక్, పట్ల కిరణ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, గంగరబోయిన శ్రీనివాస్, గాడి పెల్లి అనిల్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**దేశంలో ఐటీ రంగ వృద్ధికి బాటలు వేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్ కొనియాడారు. మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని తుర్కయంజాల్ లో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా దేశానికి రాజీవ్ చేసిన సేవలను కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మేతరి దర్శన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ గాంధీ పాలనలో అందరి మన్ననలు పొందారన్నారు. దేశంలో టెలి కమ్యూనికేషన్ అభివృద్ధి చేశారని అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే రాజీవ్ కృషి చేశారని, ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించారన్నారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చి, సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేసి, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచేందుకు అనేక కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, సుజత్ అలీ, జీవీ స్వామి గౌడ్, గుండా లింగమయ్య, రమేష్, కొల్లూరు నిరంజన్ రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీం సందడి

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' తెర మీదకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తి కావొస్తుంది. రీసెంట్‌గానే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ మీద కొన్ని సీన్లను చిత్రీకరించారు. ఆపై ప్రభాస్ మీద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కేన్స్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం సందడి చేసింది. మోహన్ బాబు, విష్ణు మంచు, ప్రభుదేవా వంటి వారు కన్నప్ప కోసం కేన్స్ ఫెస్టివల్‌కు వెళ్లారు. ఇక అక్కడే కన్నప్ప టీజర్‌ను అందరికీ పరిచయం చేశారు. కన్నప్ప టీజర్‌కు అక్కడి వారంతా ముగ్ధులయ్యారు. ఇక కన్నప్ప టీజర్‌ను ఇండియన్ ప్రేక్షకులకు చూపించేందుకు ముహూర్తాన్ని ఫిక్స్ చేశారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా కన్నప్ప టీజర్ విడుదల కానుంది. కానీ అంతకు ముందే తెలుగు ప్రేక్షకులకు కన్నప్ప టీజర్‌ను చూపించబోతున్నారు. మే 30న తెలుగులో కన్నప్ప టీజర్‌ను ముందుగా రిలీజ్ చేస్తామని విష్ణు మంచు ప్రకటించారు. ఈ మేరకు విష్ణు మంచు ఓ ట్వీట్ వేశారు. 'కేన్స్‌లో మా కన్నప్ప టీజర్‌ను అందరికీ చూపించాం. టీజర్‌ను చూసి అందరూ ప్రశంసించారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్లు, అక్కడికి వచ్చిన ఇండియన్స్ కన్నప్ప టీజర్‌ను చూసి ముగ్ధులయ్యారు. ఆ రెస్పాన్స్ చూసిన తరువాత నాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. మన ఇండియన్ ప్రేక్షకులకు జూన్ 13న టీజర్ చూపించబోతున్నాం. మే 30న తెలుగు టీజర్ ను హైద్రాబాద్‌లోని పాపులర్ థియేటర్‌లో ప్రదర్శించనున్నాం. మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి నుంచి ప్రోత్సహిస్తున్న కొంత మంది సెలెక్టెడ్ ఆడియెన్స్‌కు ఆ టీజర్‌ను చూపిస్తాం. మా టీం వారిని సెలెక్ట్ చేస్తుంది. కన్నప్ప టీజర్‌ను అందరికీ చూపించాలని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నామ'ని అన్నారు.అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.



# ఆలోచనా ధోరణి మారాలి

ఆధునిక సమాజంలో శరీరాకృతి, వర్ణం ఆధారంగా కనబరిచే వివక్షను అంతం చేయాలని కోరింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. బాడీషేమింగ్ (శరీరాకృతిని అవహేళన చేయడం) అత్యంత హేయమైన చర్య అని ఆమె అభిప్రాయపడింది. అందం, వర్ణం వంటి విషయాలతో సంబంధం లేకుండా మంచి గుణం ఆధారంగానే వ్యక్తులకు విలువనివ్వాలని చెప్పింది. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన ఈ మరాఠి సుందరి ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో మంచి అవకాశాలను దక్కించుకుంటున్నది. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి డాలీసింగ్‌కు మద్దతుగా మృణాల్ ఠాకూర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలపై సోషల్‌మీడియాలో ప్రశంసలొస్తున్నాయి. శారీరక ఆకృతిలో క్రమంగా చోటు చేసుకునే హెచ్చుతగ్గుల వల్ల తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని డాలీసింగ్ సోషల్‌మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఆమెకు మద్దతుగా నిలిచింది మృణాల్ ఠాకూర్. 'శరీరాకృతిపై చేసే అవహేళన క్షమించరానిది. ఈ విషయంలో ప్రజల ఆలోచనా ధోరణి మారాలి. శరీరం గురించి కాదు మంచి మనసు గురించి మాత్రమే ఆలోచించాలి' అని మృణాల్ ఠాకూర్ పేర్కొంది.



## లైకా ప్రొడక్షన్ భారీ చిత్రం L2 ఎంపురాన్

స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థగా లైకా ప్రొడక్షన్స్‌కి ఓ పేరుంది. తొలిసారి మలయాళ సినీ ఇండస్ట్రీలోకి లైకా ప్రొడక్షన్స్ ఓ భారీ బడ్జెట్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. ఆ చిత్రమే 'L2 ఎంపురాన్'. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా లైకా ప్రొడక్షన్స్‌కు ఎంతో కీలకమైనదనే చెప్పాలి. దక్షిణాదిలో టాప్ యా క్టర్స్‌తో కలిసి ఓ కొత్త సినీ ఇండస్ట్రీలోకి అడుగు తుండటం విశేషం. 2019లో విడుదలై బ్లాక్ విజయాన్ని సాధించిన 'లూసిఫర్' చిత్రానికి సీక్వె 'L2 ఎంపురాన్' రూపొందుతుంది. తొలి భాగం కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలునా ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేష మించేలా సినిమాను నిర్మిస్తున్నాయి. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లో సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఎగ్జయిట్‌మెంట్ ఇప్పటి నుంచే మొదలైంది. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా 'L2 ఎంపురాన్' లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్‌స్టార్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఖురేషి పాత్రను పరిచయం చేయటంతో లూసిఫర్ సినిమా ముగుస్తుంది. 'L2 ఎంపురాన్' విషయానికి వస్తే ఆ పాత్రను మరింత విస్తృతంగా ఆవిష్కరించబోతున్నారు. స్టీఫెన్ నెడుంపల్లి అసలు ఖురేషి అబ్రమ్‌గా ఎలా మారాడనే విషయాన్ని ఇందులో చూపించబోతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పృథ్వీరాజ్ సుకుమార్ మోహన్‌లాల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేస్తూ 'L2 ఎంపురాన్' స్టైలిష్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. హ్యాపీ బర్త్ డే లాలెట్టా అంటూ మోహన్ లాల్‌పై తన ప్రేమాభిమానాలను పోస్టర్ ద్వారా వ్యక్తం చేశారు పృథ్వీరాజ్.

# జూన్ 14న 'హరోం హర'

సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ఆకట్టుకునే పాటలు, ఆసక్తిని రేకెత్తించే టీజర్, ప్రోమోలకు అద్భుతమైన స్పందనతో, సినిమాపై హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. సుధీర్ బాబు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన మురుగన్ పాట, సునీల్‌తో అతని స్నేహాన్ని చూపించడం కూడా విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ముందుగా మే 31న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా జూన్ 14కి షిఫ్ట్ చేశారు. చేతిలో తుపాకీతో ఉన్న సుధీర్ బాబు బ్రాండ్ న్యూ పవర్ ఫుల్ పోస్టర్ ద్వారా ఈ వార్తను మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జూన్ 14న నోటెడ్ సినిమా ఏదీ రానందున, హరోం హర సోలోగా విడుదల కానుంది. ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. మాళవిక శర్మ కథానాయికగా నటిస్తుండగా ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ చిత్రం చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో 1989లో జరిగిన పీరియాడికల్ ఫిల్మ్.



## "యక్షిణి" వెబ్ సిరీస్ అనౌన్స్ చేసిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్



ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ సంస్థలు కలిసి చేసిన పరంపర, పరంపర 2 వెబ్ సిరీస్‌లు ప్రేక్షకుల్ని ఆకట్టుకుని విజయం సాధించాయి. ఇప్పుడు ఇదే కాంబోలో "యక్షిణి" అనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. "యక్షిణి" వెబ్ సిరీస్‌ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని "యక్షిణి" సిరీస్ ను రూపొందిస్తున్నారు. కృష్ణ, మాయ పాత్రలతో సోషియా ఫాంటసీ నేపథ్యాన్ని ఈ సిరీస్ కు ఎంచుకున్నారు దర్శకుడు తేజ మార్ని. ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాలతో రూపొందిన "యక్షిణి" ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. డైరెక్టర్ తేజ మార్ని విజన్ కు తగినట్లు భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఆర్కా మీడియా వర్క్స ఈ సిరీస్ ను నిర్మించింది. జూన్ లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో "యక్షిణి" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.



# ఇక మా కలలన్నీ వాడికోసమే

నటి యామి గౌతమ్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యధర్ సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఆ బాబుకి 'వేదవిద్' అని నామకరణం చేసినట్టు ఆయన ఆ పోస్ట్‌లో తెలియజేశారు. ఈ విషయంపై యామి గౌతమ్ కూడా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. 'ఇప్పటివరకూ ఒక ప్రయాణం.. ఇక నుంచి మరో ప్రయాణం. నా బిడ్డను తొలిసారి చూసుకున్నప్పుడు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేదు. ఇక మా జీవితం వాడికోసమే. మా కలలన్నీ వాడికోసమే. మా కుటుంబానికే కాక, దేశానికే గర్వకారణం అయ్యేలా వాడ్ని పెంచుతాను. వాడెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నా' అంటూ పేర్కొన్నది యామి గౌతమ్. తల్లి అయిన యామి గౌతమ్‌కి అభిమానులేకాక, సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.